

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 128 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 05, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# ప్రభుత్వ ప్రతిష్ట.. పక్కదారిపడుతోంది !?



పాస్టర్ హత్య కేసును నీరుగారుస్తున్నది ఎవరు

విచారణ పేరుమీద అసత్య ప్రచారాలు లెక్కలేకుండా సాగుతున్నాయి

మానవత్వం సంపుకొని పాస్టర్ హత్యపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారు

హంతకులను కాపాడడం కోసం రాజకీయ నాయకులు ఇంతలా ఆరాటపడాలా!

కిందిస్థాయి నాయకులతో పాస్టర్ను దూషింపజేస్తూ ఆనందపడుతున్నారు

రోజులు గడుస్తున్న కొద్ది కేసును తప్పుదోవ పట్టిస్తున్నారు

హంతకులకు ప్రభుత్వం అండ ఉన్నాక బాధితలకు న్యాయం ఎలా జరుగుతుంది

పాస్టర్ పగడాల ప్రవీణ్ హత్య కేసుపై తప్పుడు ప్రచారాలు చేసేవాళ్ళు పుట్టగతుల్లెకుండా పోతారు

కాలం ఎవ్వరిని వదిలిపెట్టదు అందరి లెక్కలు తీరుస్తుంది

పాస్టర్ మృతి పట్ల న్యాయం చేయమని కోరితే వ్యక్తిగత ప్రతిష్టను కించపరుస్తున్నారు : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

కోట్లాదిమంది మదిలో మంచితనాన్ని నింపుకున్న పాస్టర్ ప్రవీణ్ పగడాల జీవిత సత్యాన్ని గుర్తించకుండా తన విశ్వాస ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా జరుగుతున్న సత్య దూరమైన అంశాల ప్రచారాలను ప్రభుత్వం అరికట్టలేకపోతుందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మండిపడ్డారు. వేలాది,లక్షలాది జనం, క్రైస్తవులు రోడ్లపైకి వచ్చి నిరసన ర్యాలీలను తెలుపుతుంటే క్రైస్తవ సమాజం ఇంత క్రమశిక్షణతో ఉంటుందని బాహ్య ప్రపంచం నివ్వెరపోతుందన్నారు. హంతకులను వేటాడుటలో ప్రభుత్వాలు అలసిపోయినట్టుగా ఉన్నాయన్నారు. హంతకుల పక్షాన అధికారం ఉన్నాక సామాన్యులకు న్యాయం ఎలా జరుగుతుందని బాధ వ్యక్తం చేశారు.పాస్టర్ హత్యను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాధారణంగా తీసుకుంటుందని దానివల్ల కోట్లాది ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందన్నారు. మానవత్వం సంపుకొని మాట్లాడుతున్న నాయకులది ఒక బతుకేనా అంటూ తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పన రూపొందించాలి

సీఎం రేవంత్ రెడ్డి

7





## కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కార్యాచరణ

4

## దైవజనులు డాక్టర్ పాల్సన్ రాజ్ జన్మదినం

క్రీస్తు జ్యోతి మందిరం క్రీస్తు రాకడకు వెలుగు నింపుతుంది

కరుణాపురం మందిరంతో దేవునికరుణను ప్రకటిస్తున్నారు

ఆయన జననం ఒక చరిత్ర ఆయన జీవనం మరోచరిత్ర

క్రీస్తు బోధనలతో ఉన్నతమైన ప్రపంచాన్ని నిర్మించుకున్నారు

సువార్తను ప్రకటించడంలో ఎవరెస్టు శిఖరంలా ఎదిగారు


ప్రభువు సేవను ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమిస్తున్నారు

కోట్లాదిమంది విశ్వాసులకు నమ్మకమైన దైవజనులు

ప్రపంచ స్థాయి దైవజనులలో డాక్టర్ రెవరెండ్ పాల్సన్ రాజ్ ఒకరు

3






## శాంతిభద్రత పరిరక్షణలో రేవంత్ ప్రభుత్వం విఫలం

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

2

## ఏపీ సచివాలయంలో అగ్ని ప్రమాదం

**అమరావతి, ఏప్రిల4(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున సెక్రటేరియట్‌లోని రెండో బ్లాక్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బ్యాటరీలు ఉంటే ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగింది. గుర్తించిన ఎస్పీఎఫ్ సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రెండో బ్లాక్‌లోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, హెూం మంత్రి అనితల పేషీలు ఉన్నాయి. అయితే ఈ ఘటన ప్రమాద వశాత్తు జరిగిందా లేదా కుట్ర కోణం ఏమైనా ఉందా అనే కోణం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# శాంతిభద్రత పరిరక్షణలో రేవంత్ ప్రభుత్వం విఫలం

**ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

**హైదరాబాద్,ఏప్రిల్4(జై భీమ్ న్యూస్) :**

శాంతి భద్రతలు కాపాడటంలో రేవంత్ సర్కార్ ఘోర వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గత వారం రోజుల్లోనే నలుగురు మహిళలపై అత్యాచార ఘటనలు జరిగాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. మేడ్చల్ ఎంఎంటీఎస్ మహిళా బోగిలో ఉన్నప్పటికీ మహిళపై అత్యాచారం జరిగింది. సంగారెడ్డి కందిలో భర్తను కట్టేసి మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ గుడి దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. మార్చి 31న జర్మనీ మహిళపై పహాడీ షరీఫ్‌లో అత్యాచారం జరిగింది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే హోం మంత్రిగా ఉన్నా ఇన్ని అత్యాచారాలు జరగడం ఏందీ? ఘోరమైన ఘటనలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి వాటిపై కనీసం సమీక్షలు ఎందుకు పెట్టలేదు? రాష్ట్రంలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతుంటే, క్రైమ్ రేట్ పెరుగుతుంటే పోలీసులు మాత్రం తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం) చుట్టూ తిరుగుతున్నరు. బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా సైనికులపై అక్రమ కేసులు పెట్టే పనిలో బిజీగా ఉన్నారు. నిన్న ఒక్కరోజే బీఆర్ఎస్ సోషల్ మీడియాపైన తెలంగాణ పోలీసులు 16 కేసులు నమోదు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# తీర ప్రాంత పరిరక్షణలో నౌకాదళ అసమాన సేవలు

భారత దేశంలో క్రి.పూ.2300లో ప్రస్తుత గుజరాత్ లోని మంగ్రోల్ దగ్గర మొట్ట మొదటి నౌకాతీరం నిర్మించబడినది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యంలో మొదటిసారి నౌకా విభాగాన్ని ఏర్పరిచారు. చంద్రగుప్త మౌర్యుడి ప్రధానమంత్రి అయిన చాణక్యుడు తాను రచించిన అర్థ శాస్త్రంలో నవాధ్యక్ష పేరుతో నదీ జలాల వినియోగం గురించి నిర్దేశించాడు. బ్రిటిష ప్రభుత్వం భారత దేశాన్ని పాలిస్తున్నప్పుడు 1830లో రాయల్ ఇండియన్ నేవిని ఏర్పరిచారు. ఇది 1946 నాటికి 78 ఓడలు, 2000 మంది సిబ్బంది కలిగి ఉండేది. 26 జనవరి 1950 న భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి ఇండియన్ నేవిగా, వాహకాలకు ఇండియన్ నావల్ షిప్ గా పేరు పెట్టారు. 1961లో జరిగిన ఆపరేషన్ విజయ్ లోఇండియన్ నేవి మొట్ట మొదటి సారి యుద్ధంలో పాల్గొన్నది. 1965లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి ఎక్కువ పాల్గొనక పోయిన తీర ప్రాంతాల పరిరక్షణలో కీలకపాత్ర వహించింది. 1971లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి విశిష్టమైన పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో పాకిస్తాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన పి ఎన్ ఎస్ ఘాజి జలాంతర్గామిని ధ్వసం చేసి సముద్రంలో ముంచి వేసిన ఘనత ఐ ఎన్ ఎస్ – రాజ్ పుత్ కు దక్కుతుంది. ఐ ఎన్ ఎస్ నిర్ఘాట్, ఐ ఎన్ ఎస్ నిపత్ లు కరాచీ పోరను చుట్టిముట్టి మిగిలిన పాకిస్తాన్ పోర్టులతో రాకపోకలను, పాక్ సైన్యానికి సహాయాన్ని అడ్డుకొని భారత దేశానికి విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర వహించాయి. భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం, భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. 2004లో దక్షిణ భారత దేశాన సునామి సంభవించి నపుడు కొద్ది గంటల్లోనే నేవి 27 నౌకలు, 19 హెలీకాప్టర్లు, 06 యుద్ధ విమానా నౌకలు, 5000 మంది సిబ్బందితో ముందుగా సహాయ చర్యలు చేపట్టింది. నేవి చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టడం ఇదే ప్రథమం. భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్రపరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉమ్మడి వ్యాయా మాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. ఈ నివేదిక ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికాదళంలో భాగం. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ – విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ – ముంబాయి దక్షిణ కమాండ్ – కోచి, అండమాన్ నికోబార్ నావల్ – పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి. 1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది. 1987లో భారత నౌకాదళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు. జలాంత ర్గాముల నుండి టార్పిడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ – ఐ ఎన్ ఏస్ షల్కి. 8 డిసెంబర్ 1967లో భారత నౌకాదళంలో ప్రవేశపెట్ట బడిన తొలి జలాంతర్గామి – ఐఎన్ఏస్ కల్వరి.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు

**ఈనెల 23న పోలింగ్..25 ఫలితాలు**

**హైదరాబాద్, ఏప్రిల4(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతం రావు పేరును ఖరారు చేసింది బీజేపీ హైకమాండ్. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ పదవీకాలం మే 1తో ముగియనుంది. దీంతో కొత్త ఎమ్మెల్సీ ఎన్నికకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు పేరును ఖరారు చేసింది హైకమాండ్. మరికాసేపట్లో గౌతం రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగనుండగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఇక ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న ఫలితాలను ప్రకటించనున్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమలులోకి వచ్చింది.

# ప్రభుత్వ.. ప్రతిష్ట పక్కదారి పడుతోంది !?

మొదటి పేజీ తరువాయి


ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ హంతకుల పక్షాన నిలబడడం అనేది దేశ చరిత్రలో మొదటిసారిగా చూస్తున్నామన్నారు. పైగా పాస్టర్ ప్రవీణ్ పగడాల చనిపోయిన తీరు పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించిన కూటమి పార్టీల ద్వితీయ శ్రేణి నాయకులు హంతకుల తరఫున వకాల్తా పుచ్చుకొన్నట్లుగా పాస్టర్ మృతిపై తీవ్రంగా విమర్శిస్తున్నారన్నారు. ఒకవైపు పోలీస్ విచారణ కొనసాగుతుండగా కూటమి ప్రభుత్వానికి చెందిన నాయకులే స్వయంగా ప్రమాదమని సోషల్ మీడియాలో వీడియోలను చూస్తుంటే అర్థమవుతుందంటూ మాట్లాడడం వాళ్ళ జన్మథా సిగ్గుచేటు అన్నారు. న్యాయం అడుగుతున్న వాళ్లను పగబడుతున్న ప్రభుత్వం హంతకులను ప్రేమించడంలో, కాపాడడంలో చాణక్య నీతిని ప్రదర్శిస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో చిల్లరగాళ్లచే బూతులు తిట్టిస్తున్నది కూడా ప్రభుత్వ పెద్దలేనంటూ నాయకుల మాటలు చూస్తుంటే పలు అనుమానాలను బలపరుస్తున్నాయన్నారు. అత్యంత వేదంగా జరగాల్సిన విచారణ మందకోడిగా సాగుతుండడం కూడా ప్రభుత్వ ప్రధాన నాయకుల ఒత్తిడేనన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేసు విచారణను ఎలాంటి ఒత్తిడి లేకుండా పారదర్శకంగా నిర్వహించండని పోలీసు అధికారులకు ఆదేశించినట్లు తెలుస్తున్నప్పటికీ. అన్ని పార్టీల ప్రభుత్వ ద్వితీయ శ్రేణి నాయకులు పాస్టర్ మృతి పట్ల నోటికొచ్చినట్లు వాగుతున్నారన్నారు. సోషల్ మీడియాలో తప్పులు వీడియోలను పోస్ట్ చేయించేది కూడా బహుశా వీళ్లేనన్నట్టు పలు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. లక్షలాదిమంది క్రైస్తవులు రోడ్లెక్కుతున్న ప్రభుత్వానికి పట్టింపు లేకుండా పోతుందన్నారు. లక్షలాదిమంది కోట్లాదిమంది విశ్వాసానికి వ్యతిరేకంగా పనిచేయడం ప్రభుత్వ పెద్దలకు తగునా అంటూ మాట్లాడారు. నాయకుల దిగజారుడుతనం కూడా ఒక ఆర్టిస్టు లాంటిదేనన్నారు. అంతకులను కాపాడడం కూడా హత్యలో భాగం పంచుకుంటున్నట్లేనన్న సంగతిని మర్చిపోవద్దన్నారు. ఎన్ని మోసాలు ఎన్ని కుట్రలు ఎన్ని నిందలు ఎన్ని అవమానాలను ఎదుర్కొన్నైనా న్యాయాన్ని కాపాడుకుంటాం ధర్మాన్ని రక్షించుకుంటాం విశ్వాసాన్ని బలపరుచుకుంటాం అనే విధంగా క్రైస్తవుల యొక్క మౌన పోరాటం శాంతి పోరాటం నిజాయితీ పోరాటం రక్షణ పోరాటం కొనసాగడాన్ని ప్రపంచమంతా చూస్తుందన్నారు. ఒక్క పాస్టర్ మరణం ప్రపంచ క్రైస్తవులను ఇంతలా కదిలిస్తుందని ఎవరు ఊహించలేదన్నారు. హాస్టల్ కేసును సునాయాసంగా తీసుకుంటున్న ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదన్నారు. ప్రతిపక్షాలకు పాస్టర్ కేసుతో ఏం సంబంధం అంటూ చిదరించుకుంటున్న ప్రభుత్వ పెద్దలు న్యాయం ఎందుకు చేయడం లేదో అంతరంగంగా ప్రశ్నించుకోవాలన్నారు. ఎవరికి సమాధానం చెప్పం అడ్డు బారినతనాన్ని ప్రదర్శిస్తామంటే ప్రజాస్వామ్యంలో కుదరదని తెలుసుకోవాలన్నారు. ప్రపంచమంతా ఇప్పటివరకు రాష్ట్రం మృతి పట్ల కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కనీసం మాటమాత్రానికైనా స్పందించడం లేదన్నారు. పాస్టర్లను రాతకంగా చంపడమే నిజాయితీ అనుకుంటే మణిపూర్ కు ఆంధ్రప్రదేశ్ కు తేడా ఏముందన్నారు.ప్రజల విశ్వాసాన్ని బలహీనపరచడమే ప్రభుత్వ పనైతే దాని పర్యవ స్థానం ప్రభుత్వంపై ఎంత దారుణంగా పడుతుందో కాలమే సమాధానం చెబుతుందన్నారు. ఎన్ని నిందలు వేస్తున్న క్రైస్తవ సమాజం భరిస్తున్నారే తప్ప ఏమాత్రం ప్రభుత్వాన్ని విమర్శించడం లేదన్నారు. పాస్టర్ హత్య కేసును చేదించడంలో పోలీస్ అధికారులు విఫలమైనట్లయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కూటమి నాయకుల విశ్వాసం పూర్తిగా నశించినట్లేనన్నారు. పోలీస్ విచారణలో పరిగణలకు రాని సోషల్ మీడియా వీడియోలను రాజకీయ నాయకులు ఎందుకు ప్రస్తావిస్తున్నారన్నారు. పాస్టర్ కేసు విచారణలో భాగంగా ప్రభుత్వం ఎంత ఆలస్యం కొనసాగిస్తే క్రైస్తవ సమాజం అంతటి డిటైన సమాధానం చెప్పడానికి సిద్ధపడి ఉందన్నారు. ప్రభుత్వ పెద్దలకే పట్టింపు లేనప్పుడు పోలీసు అధికారులు మాత్రం ఏం చేయగలరన్నారు. పాస్టర్ హత్య కేసును చేదిస్తారా కాలయాపన చేస్తారా ప్రభుత్వమే తేల్చుకోవాలన్నారు. పోలీసులపై ఒత్తిడి తీసుకొస్తుంది ఎవరు అంటూ సూటిగా అడిగారు. పాస్టర్ మరణాన్ని అసత్యంగా ప్రచారిస్తూ, అవగాహన లేకుండా తప్పుడు స్టేట్మెంట్స్ చేస్తే పుట్ట గతులు లేకుండా పోతారని గుర్తుంచుకోవాలన్నారు. కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని పరిగణలోనికి తీసుకొని హంతకులకు సహకరించే విధంగా విచారణ సాగిస్తామంటే ఇట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదంటూ క్రైస్తవ సమాజం హెచ్చరిస్తుందన్నారు .మొదటి నుండి పాస్టర్ కుటుంబం క్షమించే గుణంతో ఉన్నప్పటికీ పోలీస్ అధికారులు ప్రవీణ్ పాస్టర్ మృతి మిస్టరీని రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలతో పాటు దేశం మొత్తానికి ప్రపంచ క్రైస్తవానికి సమాధానం చెప్పాల్సిన పూర్తి బాధ్యత ఉందన్నారు. ఏదో అల్లాటప్పగా మాట్లాడితే సరిపోతుందిలే కేసుదేమున్నదని అనుకుంటే అధికారుల మెడలకు సత్యవాక్కు చుట్టుకోక తప్పదన్నారు. అంతర్జాతీయ న్యాయవాదులు కేసులో ఏం జరుగుతుందని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారన్నారు.ఇప్పటికే కీలకమైన సాక్షాదారాలను సేకరించిన అంతర్జాతీయ న్యాయవాదుల సమూహము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసు విషయంలో ఎంతటి స్థాయికి అయిన లాగడానికి సిద్ధపాటు కలిగి ఉన్నారన్నారు. న్యాయం చేయమణి కోరుతున్న సామాన్యులను ఇతర పార్టీలకు చెందిన వారుగా ముద్రలు వేస్తూ కేసులు నీరుగారుస్తున్నారు. క్రైస్తవ సమాజం మౌనాన్ని తక్కువగా అంచనా వేయొద్దని న్యాయం జరిగే వరకూ వల్ల పోరాటాలకు ,ఆటంకాలు కలిగించినట్లయితే ఊహించని పరిణామాలతో ప్రభుత్వం బజారునపడక తప్పదన్నారు.

# మహనీయున్ని జ్ఞాపకం చేసుకొనుటా మానవ ధర్మం

**వ్యాసం వివక్షలపై తిరుగుబాటు జెండా బాబూజీ!**
**డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జీవన విధానం అందరికీ ఆదర్శం**

**హైదరాబాద్, (జై భీమ్ న్యూస్) :**

భారతీయ దళిత వర్గాల పెన్నిధి, పరిపాలనాదక్షుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ఏప్రిల్ 5వ తేదీన యావత్ భారతదేశం ఉత్సాహంగా జరుపుకుంటోంది.స్వాభిమానానికి, కార్యదీక్షకు, పోరాటపటిమకు, సంస్కర్త హృదయానికి,గొప్ప నాయకత్వానికి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ప్రతీక. ప్రత్యేకంగా కుల రాజకీయ వివక్షలపై బాబూజీ తిరుగుబాటు బావుటా.అగ్రశ్రేణి నాయకులకు సైతం స్ఫూర్తినిచ్చే ఆదర్శ వ్యక్తిత్వం బాబూ జగ్జీవన్ రామ్ ది. ఆయన జయంతి సందర్భంగా గొప్ప విజయగాథ అయిన బాబూజీ జీవితాన్ని స్మరించుకుందాం.జగ్జీవన్రామ్ బీహార్లోని ఆరా పట్టణానికి దగ్గర ఉన్న చాంద్వ గ్రామంలో 1908 ఏప్రిల్ ఐదవ తేదీన జన్మించారు. బసంతీ దేవి, శోభీరాం జగ్జీవన్ రామ్ తల్లిదండ్రులు.జగ్జీవన్ రామ్ స్కూల్ కి వెళ్లే నాటికి, చర్మకారులు, పాకీ వృత్తి వారు మొదలగు దళిత కులాల ప్రజలు దుర్భరమైన అంటరానితనం, బానిసత్వంలో నలిగిపోతూ ఉండేవారు. గ్రామ వీధుల్లో, పురవీధుల్లో, చర్మకారులు నడవడానికి ఆంక్షలు ఉండేవి. చెప్పులు వేసుకొనో, తలపాగా చుట్టుకొనో, గొడుగు వేసుకొనో, చర్మకారులు సవర్ణ హిందువుల వీధుల్లో అసలే తిరగరాదట. మంచినీటి బావులు,చెరువుల వద్దకు సవర్ణులు చర్మకారులను రానిచ్చేవారు కారు.వీరికి ఏ దేవాలయంలోనూ ప్రవేశం ఉండేది కాదు.చర్మకారులు,పాకీపని వారు, ఇతర కులాల వారు తమ మల మూత్రాలు ఎత్తి పోయడానికి, తమకు సేవలు చేయడానికే ఉన్నారన్న తప్పుడు నమ్మకాల్లో ఆ రోజుల్లో ఆధిపత్య కులాల వారుండేవారు.జగ్జీవన్రామ్ చదువుకుంటున్న ఆరా పట్టణం స్కూల్లో అగ్రకుల హిందువులకు, ముస్లింలకు వేరువేరు మంచినీటి కుండలుండేవి. దాహంతో ఉన్న జగ్జీవన్రామ్ ఒకరోజు అగ్రకుల హిందువుల కుండలోని మంచినీళ్లు తీసుకుని తాగాడు. ఇది చూసిన అగ్రకులాల విద్యార్థులు " చర్మకారుడైన అయిన జగ్జీవన్ రామ్ ముట్టుకున్న కుండని మేము ముట్టుకోము " అని, స్కూలు కుండలో మంచి నీటిని తాగడం మానేశారు. దీనితో హెడ్మాస్టర్ అగ్రకుల విద్యార్థులకు, దళిత విద్యార్థులకు వేరు వేరు మంచినీటి కుండలు పెట్టించారు. ఇది చూసిన జగ్జీవన్ రామ్ హిందువులు, ముస్లింల కంటే తన దళితుల సాంఘిక స్థాయి ఇంత హీనమైనదా అని తీవ్రంగా కలత చెందాడు. ఆగ్రహించాడు. ఎవరూ చూడకుండా కుండలను తానే పగలగొట్టి, ఎవరో పగలగొడుతున్నారని ఫిర్యాదు చేసేవాడు.మళ్లీ పెట్టేవారు జగ్జీవన్ మళ్ళీ పగలగొట్టేవాడు . చివరికి, జగ్జీవన్ అభిమతాన్ని గమనించిన హెడ్మాస్టర్ విద్యార్థులందరికీ స్కూల్లో ఒకటే కుండ ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో జగ్జీవన్ శాంతించాడు. సంతోషించాడు .అలా జగ్జీవన్ రామ్ భవిష్యత్ పోరాటాలకు స్కూల్లోనే పునాదులు పడ్డాయి. బనారస్ లో క్షవరం కోసం మంగలి షాప్ కి వెళ్ళేవాడు. జగ్జీవన్ రామ్ చర్మకార కులస్తుడని తెలిశాక, మంగలి వారు క్షవరం చేయడం మానేశారు. చర్మకారులకు క్షురకర్మ చెయ్యడానికి నిరాకరించడం మానవత్వానికే తీరని అవమానమని, ఇందుకు నిరసనగా ప్రజలు మంగలి షాపులను బహిష్కరించాలని జగ్జీవన్ రామ్ బస్తీలన్నీ తిరిగి జనాన్ని కూడగట్టాడు.ప్రజలు బహిష్కరించడం మొదలుపెట్టారు దీనితో మంగలివారు వైఖరిని మార్చుకుని చర్మకారులకు క్షవరాలు చేయడానికి ముందుకు వచ్చారు.జగ్జీవన్ రామ్ ఆర్య సమాజం వారి విద్యార్థి వసతి గృహంలో భోజనం చేస్తూ కాలేజీకి వెళ్లేవాడు. జగ్జీవన్ రామ్ కులం తెలుసుకున్న హాస్టల్లోని వంటవారు అతని పాత్రలు కడగడం మానేసారు. ఈ సంగతి తెలియగానే మెస్ మేనేజర్ పనివారిని మందలించాడు. ఫలితం లేదు. జగ్జీవన్ రామ్ హాస్టల్ లో ఉన్నంత వరకు




ఏ ఒక్క దళితేతర పని వారు అంట్లు తోమే పనిలో చేరలేదు.ఒక అధ్యాపకుని ఆహ్వానం మేరకు జగ్జీవన్రామ్ నాలుగు రోజులు అతని ఇంట్లో భోజనం చేశాడు. నాలుగోరోజు జగ్జీవన్ రామ్ చర్మకారుడని తెలిసిన నౌకర్లు అధ్యాపకుని ఇంట్లో పని మానేశారు. ఆ తర్వాత ఆశీఘాట్ లో ఒక శూద్రుని ఇంటిని జగ్జీవన్ రామ్ అద్దెకు తీసుకున్నాడు. ఒక నెల అద్దె అడ్వాన్స్ కూడా చెల్లించాడు. మరుసటి రోజు ఇంట్లో చేరడానికి సామాన్యులతో వెళ్లగా, ఆ ఇంటి యజమాని అడ్వాన్స్ డబ్బుతో ఎదురొచ్చాడు.తానొక పూజారి వద్ద నౌకరిని అని, చర్మకారులైన మీకు ఇల్లు అద్దెకిచ్చిన సంగతి తెలిస్తే, తన ఉద్యోగం ఊడుతుందనీ, ఇరుగుపొరుగులు కూడా హేళన చేస్తారు కనుక, అడ్వాన్స్ డబ్బు వెనక్కి తీసుకుని తిరిగి వెళ్ళమని జగ్జీవన్రాంని ఇంటి యజమాని కోరాడు. చాలా అవమానంగా భావించిన జగ్జీవన్రామ్ " అడ్వాన్స్ కూడా ఇచ్చాను. ఇప్పుడు వద్దంటున్నావు. ఏం చేసుకుంటావో చేసుకో. నేను ఇక్కడి నుంచి కదలను" అంటూ సామాను తో సహా అద్దె ఇంట్లోకి ప్రవేశించాడు. కొద్దిరోజులు ఇంటి యజమాని, జగ్జీవన్రామ్ ఎడమొహం పెడమొహంగా ఉన్నప్పటికీ, త్వరలోనే వారిద్దరి మధ్య స్నేహపూర్వక సంబంధం ఏర్పడింది. బాబూజీ చిన్ననాటి నుంచే వివక్షలపై తిరుగుబాటు చేశాడు అనే దానికి ఈ సంఘటనలు కొన్ని మచ్చుతునకలు.జగ్జీవన్ రామ్ 1914లో లో పట్టణంలో ప్రాథమిక విద్య ప్రారంభించి, 1925లో అగర్వాల్ మిడిల్ స్కూల్ నుండి మెట్రిక్యులేషన్ పాసయ్యారు. కాలేజీ విద్య కోసం బెనారస్ విశ్వవిద్యాలయంలో చేరి, అనారోగ్య కారణాల వల్ల చదువు మధ్యలో వదిలివేయవలసి వచ్చింది. బాబూజీ ఉన్నత విద్య పట్ల శ్రద్ధతో, కలకత్తాలోని విద్యాసాగర్ కాలేజీలో చేరాడు.1927లో కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి బీఎస్సీ డిగ్రీ పట్టా పుచ్చుకున్నారు. ఆనాటి సమాజంలో బాల్యవివాహాలు సహజమైనందున జగ్జీవన్ రామ్ కు ఎనిమిదవ ఏటనే వివాహం జరిగింది. భార్య కొద్దికాలానికే (1933లో) చనిపోయింది. తిరిగి 1935లో డాక్టర్ బీర్బల్ కుమార్తె ఇంద్రాణి దేవితో పెళ్లి జరిగింది. వీరికి సురేష్ కుమార్,మీరా అను ఇద్దరు సంతానం కలిగారు. జగ్జీవన్ రామ్ కుమార్తె శ్రీమతి మీరాకుమార్ కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా అనేక శాఖల్లో పని చేశారు. అలాగే పార్లమెంట్ స్పీకర్ గా కూడా పని చేశారు.1927లో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జగ్జీవన్రామ్ లాఠీఛార్జి కి గురయ్యారు. సంత్ శిరోమణి గురు రవిదాస్ సమ్మేళనాలు నిర్వహించి, ఒకవైపు దళితులను సంఘటితం చేస్తూనే, దేశ స్వాతంత్ర సముపార్జన కోసం మరోవైపు స్వరాజ్య ఉద్యమాల్లో పాల్గొన్నారు.1930 లో గాంధీ దృష్టి జగ్జీవన్ రామ్ పై పడింది.1935లో కాన్పూర్లో జరిగిన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ (అఖిల భారత దళిత వర్గాల సంఘం) మహాసభలకు అధ్యక్షత వహించగా, ఈ మహాసభలను గాంధీ ప్రారంభించడం విశేషం. డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ కు 1936 నుండి 1942 వరకు బాబూజీ అధ్యక్ష వహించారు. 1935లో జగ్జీవన్రామ్ బీహార్ శాసనమండలికి నామినేట్ అయ్యారు. అదే సంవత్సరం బీహార్ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో మొత్తం 15 ఎస్సీ రిజర్వుడు ఎమ్మెల్యే స్థానాలకు జగ్జీవన్ రామ్ అభ్యర్థులను పోటీకి దింపారు. 15 నియోజకవర్గాలకు 15 మంది అభ్యర్థులు గెలిచారు. వీరిలో 14 మంది ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మరో విశేషం. 1942 ఆగస్టు 7 న ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు జగ్జీవన్రామ్ జైలుకు వెళ్లవలసి వచ్చింది. అంతే కాదు అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ ను రద్దు చేసింది. 1943లో జగ్జీవన్రామ్ జైలు నుండి విడుదలయ్యాడు. విస్తృత పర్యటనలు చేసి, సభలు సమావేశాలు నిర్వహించి, దళిత వర్గాల్లో చైతన్యం తీసుకురావడానికి జగ్జీవన్ రామ్ చాలా కృషి సల్పారు. 1946లో నెహ్రూ ప్రధానిగా ఏర్పడిన తాత్కాలిక మొదటి మంత్రి మండలిలో జగ్జీవన్రాం మొదటి కార్మిక శాఖ మంత్రి గా చేరారు. మంత్రులందరిలోకెల్లా చిన్న వయసు వాడైనందున అందరూ బాబూజీని " బేబీ మినిస్టర్ " అని పిలిచేవారు. అప్పటినుండి 29 సంవత్సరాలు కేంద్రమంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా, సెంట్రల్ పార్లమెంట్ బోర్డు సభ్యునిగా, పిసిసి అధ్యక్షునిగా, ఇంకా అనేక కీలక పదవులను బాబూజీ నిర్వహించారు. దళిత వర్గాల ప్రజల సమస్యలు, అభిప్రాయాలను తెలియ చేయమని, బ్రిటిష్ కాబినెట్ మిషన్ బాబూజీని ఆహ్వానించింది. 1947లో రాజ్యాంగ పరిషత్తు కు బాబూజీ ఎన్నికయ్యారు. ఇదే సంవత్సరం ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ కార్మిక మహాసభ అధ్యక్షునిగా బాబూజీ ఎన్నికయ్యారు. కేంద్ర కార్మిక శాఖ, వ్యవసాయం, ఆహారం, ఉపాధి, పునరావాసం, రక్షణ, రైల్వే, సమాచార శాఖలను మూడు దశాబ్దాలు ఎంతో ప్రజ్ఞాపాటవాలతో, బాధ్యతతో బాబూజీ నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో, నాయకత్వాల్లో, అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం లభించడానికి బాబూజీ అవిశ్రాంతంగా కృషి చేశారు. ఇందిరాగాంధీ నియంతృత్వ ధోరణితో విసిగిపోయిన జగ్జీవన్రామ్ కాంగ్రెస్ పార్టీ నుండి విడిపోయి " కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ " అనే పార్టీని స్థాపించారు. తర్వాత ఇది జనతా పార్టీలో విలీనమైంది .1977లో మురార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా జనతా పార్టీ ఏర్పాటు చేసిన ప్రభుత్వంలో జగ్జీవన్ రామ్ కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా 1979 వరకు కొనసాగారు. అంతఃకలహాల కారణంగా, జనతా పార్టీ ప్రభుత్వం పడిపోయింది. 1980లో బాబూజీ కాంగ్రెస్ (జె) పేరుతో, పార్టీని స్థాపించారు. 1950లో సికింద్రాబాద్ కర్బలా మైదానంలో జరిగిన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ మహాసభల్లో బాబూజీ పాల్గొన్నారు. గడ్డివాములో మాదిగ కోటేశు దహనం సంఘటనపై 1965లో బాబూజీ, కృష్ణా జిల్లా కంచికచర్ల గ్రామాన్ని సందర్శించారు.1976 లో ప్రతిష్ఠాత్మకమైన ఆంధ్రప్రదేశ్ హరిజన మహాసభల్లో ముఖ్య అతిథిగా బాబూజీ పాల్గొన్నారు. మన రాష్ట్రానికి చెందిన మాజీ కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖామంత్రి కీర్తిశేషులు జేబీ ముత్యాలరావు , రాష్ట్ర మాజీ మంత్రి డిప్యూటీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీమతి సదాలక్ష్మి, ముదిగొండ ఈశ్వరయ్య మొదలగు దళిత నాయకులకు బాపూజీ అండగా ఉన్నారు. 1985లో దేశ ప్రజలు బాబూజీ జన్మదినోత్సవాన్ని " సమతా దివస్ " గా జరుపుకున్నారు. 1986 జూలై 6వ తేదీన మహా పరినిర్వాణం చెందిన బాబూజీ కోసం, కేంద్ర ప్రభుత్వం దేశమంతటా మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. జూలై ఏడవ తేదీని రాష్ట్ర ప్రభుత్వాలు సంతాప సెలవు దినాన్ని ప్రకటించాయి. సాహసి, మేధావి, ఉద్యమకారుడు, పరిపాలనాదక్షుడు, ఆత్మగౌరవ జెండా, నాయకుడు, విజేత, అయిన బాబూజీ జీవితం ఒక గొప్ప విజయగాథ. ప్రజల్లో కార్యకర్తల్లో, నాయకుల్లో స్ఫూర్తి రగిలిస్తూనే ఉంది. బాబూజీ జీవితాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి.బాబూజీకి ఇప్పటికైనా భారత ప్రభుత్వం " భారత రత్న " ను ప్రకటించాలి. వివక్షల కొలిమిలో నుంచి నిగ్గుతేలిన నిరుపమాన ప్రజా నాయకుడు బాబూజీకి సమతా చేతనాంజలి.(నేడు బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి)



# సంపాదకీయం

## బెట్టింగ్ యాప్‌లను నిషేధించలేరా?



ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు.. ఇలా చెప్పుకుంటూపోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన రాష్ట్రాల్లో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వర్టైజ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ బెట్టింగ్ యాప్‌లను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం.ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు. కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు కూడా ఉన్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, యూట్యూబర్లు కొంతమంది ఇవి నిషేధించినవని, వీటి తీవ్రత ఈ స్థాయిలో ఉంటుందని తెలియక ప్రమోట్ చేశామని తప్పించుకుంటున్నారు. ఇదే బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబారు లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆ యా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. మన రాష్ట్రంలో 1974లో ఎ.పి. గేంబ్లింగ్ యాక్ట్ వచ్చినా గోవా, సిక్కిం తదితర రాష్ట్రాల్లో ఉండడంతో ఇక్కడ నియంత్రణ సాధ్యం కాలేదు. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు కేంద్ర రెవెన్యూ సెక్రటరీయే ప్రకటించారంటే దీని ఆదాయంపై ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వున్నదో అర్థమౌతోంది. ప్రజలు ఎలా పోయినా పరవాలేదు. మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. అంటే సులభంగా ఆదాయం రావడమనేది ప్రజలకే కాదు, ప్రభుత్వాలకు కూడా అలవాటయ్యిందనే వాదనలకు బలం చేకూర్చినట్లయ్యింది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందనే పేరుతో దీనిపై నియంత్రణ చేయకపోవడం దుర్మార్గం. ఈ ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే.. విలాసాల కోసమో, సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతోనో మోసపోతుంటే... అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు ఎందుకని ఎటువంటి నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదు? సాంఘికంగా ఇంతటి ప్రభావాన్ని చూపుతున్నవాటిని ఎందుకు నిషేధించలేకపోతున్నవి? కేవలం వీటి ద్వారా ప్రభుత్వాలకు వచ్చే ఆదాయమే కొలమానమా? ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు! కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి గురించి నిత్యం వల్లె వేస్తూ వుంటుంది. మరి యువత ఈ బెట్టింగ్, జూదం యాప్‌ల ద్వారా నాశనమైపోతుంటే పట్టనట్లుండడం ఏం దేశభక్తి? ఇటువంటి వాటిని నిషేధించవద్దని ఎవరూ చెప్పలేదు. మరి ఎందుకు నిషేధించడం లేదు? అనేక దేశాల్లో 1949 లోనే ఇటువంటి బెట్టింగ్, జూదాలను సంఘ విద్రోహ చర్యలుగా పరిగణించి నిషేధించాయి. మన దేశంలో కూడా దేశవ్యాప్తంగా ఒకే చట్టం రావాలి. వీటిని అడ్డగోలుగా ప్రమోట్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వీటి సూత్రధారులను, మోసగించి విదేశాలకు పారిపోయిన వారిని దేశంలోకి రప్పించి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి. యువత బెట్టింగ్, జూదం, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా పరివర్తన కలిగించాలి. యువతకు ఉపాధి కల్పనపై ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయాలి. కుటుంబాల్లో కూడా ఇటువంటి జూదాల జోలికి వెళ్లకుండా రెగ్యులర్‌గా కనిపెట్టుకుంటూ ఉండాలి. అప్పుడే యువతను ఈ బెట్టింగుల నుండి కాపాడుకోగలం.

## మద్యం స్కామ్ కేసులో కసిరెడ్డికి చుక్కెదురు

### పిటిషన్‌ను డిస్మిస్ చేసిన హైకోర్టు

**అమరావతి, జై భీమ్ న్యూస్:**

మద్యం స్కాం కేసులో సీఐడీ నోటీసులను సవాలు చేసిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. సీఐడీ నోటీసులను సవాలు చేస్తూ కసిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. తొందర పాటు చర్యలు తీసుకోకుండా సీఐడీకి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వటానికి కూడా హైకోర్టు నిరాకరించింది. 164 స్టేట్‌మెంట్ ఇవ్వటానికి వెళ్తే అరెస్టు చేసే అవకాశం ఉందని పిటిషనర్ తరఫున న్యాయవాది వాదించారు. విచారణకు కొంత సమయం ఇవ్వాలని కోరటంతో ఆ దిశగా నోటీ-సులు జారీ చేయాలని సీఐడీని హైకోర్టు ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్‌లో మద్యం కుంభకోణం వ్యవహారం పెద్ద దుమారం రేపిన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మద్యం కుంభకోణంలో తెర వెనుక లావాదేవీలను వెలుగులోకి తెచ్చేందుకు ప్రయత్నించింది. ఈ కుంభకోణంలో మొత్తం వ్యవహారాన్ని గత ప్రభుత్వంలో ఐటీ- సలహాదారుగా పనిచేసిన కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెర వెనుక ఉండి నడిపించారని ఆరోపణలు ఉన్నాయి. తాజాగా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా ఆయన గురించి కామెంట్స్ చేయడం ఆ ఆరోపణలకు మరింత బలాన్ని చేకూర్చింది.

# మహోన్నత పార్లమెంటేరియన్

భారత దేశ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందిన నేత జగ్జీవన్ రామ్. అతి చిన్న వయస్సులో (27 ఏళ్లకే) శాసనమండలి సభ్యుడిగా ఎన్నికయ్యి రికార్డు సృష్టించిన ప్రజానాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, బాబూ జగ్జీవన్ రాం. పొలిటికల్ కింగ్ మేకర్‌గా రాజకీయంలో రాణించి, అధికారం కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు కోసమే పనే చేసిన మహోన్నత వ్యక్తిత్వం ఆయన సొంతం. యాభై ఏళ్ళు పార్లమెంట్‌లో సభ్యునిగా కొనసాగిన సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం, షాబాద్ జిల్లా, ఛాందా గ్రామంలో శివిరం, బసంతి దేవి దంపతులకు జగ్జీవన్ జన్మించారు. ఆయన ఒక పేద దళిత కుటుంబంలో జన్మించడంతో ఎన్నో అవమానాలను, ఛీత్కారలను ఎదుర్కొన్నారు. చిన్ననాడే తండ్రి చనిపోవడంతో సాంఘిక, ఆర్థిక ఇక్కట్ల మధ్య తల్లి వసంతీదేవి సంరక్షణలో తన చదువు కొనసాగించారు. రాత్రింబవళు ృ భోజ్‌పురితో పాటు హిందీ, ఇంగ్లీషు, బెంగాలి, సంస్కృత భాషల్లో ప్రావీణ్యం సంపాదించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఇంటర్, కలకత్తా విశ్వ విద్యాయం నుంచి డిస్టింక్షన్‌లో బిఎస్సీ డిగ్రీ పూర్తి చేసి పట్టభద్రు డయ్యారు. పీజీ చదువు పూర్తి చేశారు. కార్మికుల కోసం పోరాడి 35వేల మంది కార్మికులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి అనేకమంది జాతీయ నాయకుల దృష్టిలో పడ్డారు. ఆయన జీవితకాలం 78 ఏళ్ళు అయితే అందులో 52 ఏళ్ళు రాజకీయ జీవితం గడిపారు. 1952లో భారత రిపబ్లిక్ తొలి లోక్‌సభ ప్రవేశించిన జగ్జీవన్‌రామ్ వరుసగా ఎనిమిది సార్లు గెలిచారు. ఏకధాటిగా 33 సంవత్సరాలు కేంద్రమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా ఆయన ప్రత్యేకత చాటుకున్నారు. మొదటి శ్రేణి పార్లమెంట్ రియన్‌గా నిలిచారు. మంత్రి మండలిలో అతి చిన్న వయసుడ్కెన జగ్జీవన్‌రామ్‌ను అందరూ 'బేబి మినిష్టర్' అని పిలిచేవారు. ప్రజలంతా ప్రేమతో 'బాబుజీ' అని పిలిచేవారు. వ్యవసాయ శాఖ మంత్రిగా, ఆహార శాఖ మంత్రిగా, రైల్వే మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో సేవలనందించిన ప్రగతిశీలి ఆయన. దామోదరం సంజీవయ్యను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చెయ్యటంలో కీలకపాత్ర పోషించారు. 1942లో కాంగ్రెస్ లో చేరి, జగ్జీవన్ 1969లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 1977లో ఇందిరా గాంధీతో విభేదించి పార్టీ నుంచి బయటకు వచ్చి 'ప్రజాస్వామ్య కాంగ్రెస్' పార్టీ ఏర్పాటు చేశారు. ఇంద్రాణిదేవితో బాబుజీకి 1935 జూన్ 1న వివాహం జరిగింది. ఇంద్రాణి కూడా స్వాతంత్ర్య సమరయోధురాలు. ఆయన కుమార్తె మీరాకుమార్ తండ్రి ఆదర్శాలతోనే పెరిగి, ఆయన బాటలోనే కేంద్రమంత్రిగా, లోక్‌సభ స్పీకర్‌గా దేశానికి సేవలందించారు. బాబుజీ గొప్ప రచయిత అన్న సంగతి చాలా మందికి తెలియదు. ఆయన హిందీలో, ఇంగ్లీషులో రచనలు చేశారు. "భారత దేశంలో కులం సవాళ్ళు", " జీవన సరళి వ్యక్తిత్వ వికాసం" అను రెండు విశిష్ట గ్రంథాలను రాశారు. ఆయన గొప్ప అధ్యయనశీలి. ఉజ్జయినిలోని విక్రమ విశ్వ విద్యాయం 1967లో జగ్జీవన్‌రామ్‌కి 'డాక్టర్ ఆఫ్ సైన్స్' గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆయన సేవను మెచ్చిన కాన్పూర్ విశ్వవిద్యాయం 1968లో డాక్టరేట్‌తో సత్కరించింది. జగ్జీవన్ రామ్ అమూల్యరత్నం" అని గాంధీ ఒక సందర్భంలో రాశారు. 1986 జూల్కై 6వ తేదీన బాబూజీ తన తుదిశ్వాస విడిచారు. బాబు జగ్జీవన్ రామ్ వరుసగా ప్రజాప్రతినిధిగా, భారత దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన క్యాబినెట్ మంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన కేంద్ర కార్మిక మంత్రిగా 1946 నుండి 1952 సంవత్సరం వరకు ఉన్నారు. ఆయన 1952 నుండి 1956 సంవత్సరం వరకు కేంద్ర సమాచార శాఖ మంత్రిగా ఉన్నారు. 1956 నుండి 1962 వరకు కేంద్ర రవాణా, రైల్వే శాఖ మంత్రిగా పనిచేశారు. 1962 నుండి 1963 సంవత్సరం వరకు ఆయన కేంద్ర రవాణా మరియు సమాచార శాఖ మంత్రిగా ఉన్నారు. 1966 నుండి 1967 సంవత్సరం వరకు కేంద్ర కార్మిక, ఉపాధి మరియు పునరావాస శాఖ మంత్రిగా పని చేశారు. 1967 నుండి 1970 వరకు కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నారు. 1970–1974, 1977 – 1979 కేంద్ర రక్షణ మంత్రిగా ఉన్నారు. 1974 నుండి 1977 వరకు కేంద్ర వ్యవసాయ, నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నారు. సెప్టెంబర్ 1976 నుండి 1983 ఏప్రిల్ వరకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అధ్యక్షుడిగా పని చేశారు. భారత ఉప ప్రధానమంత్రిగా, 1977 మార్చి 24 నుండి 1979 జూలై 28 వరకు విధులు నిర్వర్తించారు.

# దైవజనులు

## డాక్టర్ పాల్సన్ రాజ్ జన్మదినం









**క్రీస్తు జ్యోతి మందిరం క్రీస్తు రాకడకు వెలుగు నింపుతుంది**

**కరుణాపురం మందిరంతో దేవునికరుణను ప్రకటిస్తున్నారు**

**ఆయన జననం ఒక చరిత్ర ఆయన జీవనం మరోచరిత్ర**

**క్రీస్తు బోధనలతో ఉన్నతమైన ప్రపంచాన్ని నిర్మించుకున్నారు**

**సువార్తను ప్రకటించడంలో ఎవరెస్టు శిఖరంలా ఎదిగారు**

**ప్రభువు సేవను ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమిస్తున్నారు**

**కోట్లాదిమంది విశ్వాసులకు నమ్మకమైన దైవజనులు**

**ప్రపంచ స్థాయి దైవజనులలో డాక్టర్ రెవరెండ్ పాల్సన్ రాజ్ ఒకరు**

**హైదరాబాద్, (జై భీమ్ డెస్క్) :**

తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ జిల్లాలో కరుణాపురంలో నిర్మాణం దాల్చిన క్రీస్తు జ్యోతి మందిరం ప్రపంచ స్థాయిలో పేరుగాంచింది. దాని నిర్మాణ కర్త ,దైవ సేవకు దీనబాంధవుడు క్రీస్తు బోధనలకు అత్యంత ప్రియుడు రెవరెండ్ డాక్టర్ పాల్సన్ రాజ్ నేటి జన్మదినం సందర్భంగా జై భీమ్ పత్రిక రెవరెండ్ పాల్సన్ రాజ్ అఖండ సేవకు జ్ఞాపికగా ప్రత్యేక కథనంతో గౌరవించింది. మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోట్లాదిమంది విశ్వాసులు ప్రార్థిస్తున్నారు. నశించిపోయిన ఆత్మలను రక్షించుటకు భారం కలిగి దేవుని చిత్తాన్ని నెరవేర్చుటలో డాక్టర్ పాల్సన్ రాజ్ ప్రత్యేకతను చాటుతున్నారు. బాల్య జీవితంలో సామాన్య స్థాయిని ఎదుర్కొని 1989లో దేవుని దర్శనాన్ని కలిగిన వారుగా 15 సంవత్సరాల వయసులో దైవ సేవకు సమర్పించుకున్నారు. 36 సంవత్సరాలుగా దేవుని సేవలో లక్షలాది విశ్వాసులను సంపాదించుకున్న డాక్టర్ పాల్సన్ రాజ్ దేవుని రాజ్య సువార్త వ్యాప్తి కొరకు రాత్రింబగళ్లు సేవాతార్పరుడై ముందుకు సాగుతున్నారు. చిన్న స్థాయి సేవకునిగా దేవుని సేవలు ప్రారంభించిన రెవరెండ్ పాల్సన్ రాజ్ నేడు ప్రపంచ స్థాయి దైవజనులలో ఒకనిగా పేరు ప్రఖ్యాతలను అనుభవిస్తున్నారు. భారతదేశంలో మొదటిదిగా ప్రపంచంలో రెండవదిగా కరుణాపురంలో క్రీస్తు జ్యోతి ఆలయం నిర్మించిన తీరు నభూతో నా భవిష్యత్తుల తీర్చిదిద్దబడినది. క్రీస్తు సువార్తను, క్రైస్తవ పరిధిలోనే బోధిస్తూ గంభీరమైన స్వరంతో దేవుని పాటలు పాడుతూ అశేష విశ్వాసులను సంపాదించుకున్నారు. ఎన్నో మానసిక దాడులు, మరెన్నో ఆర్థిక ఇబ్బందులు మరొకవైపు ఆరోగ్య సమస్యలు లెక్కలేకుండా వెంటాడుతున్నప్పటికిని లెక్కలేనన్ని రాత్రులు ఉపవాస ప్రార్థనలతో దేవుని సన్నిధిలో బలమైన విశ్వాస యోధునిగా తనకు తాను సిద్ధపరచుకున్నారు. కరుణాపురం అంటేనే క్రైస్తవ క్రమశిక్షణ. క్రీస్తు జ్యోతి మందిరం అంటేనే క్రమశిక్షణకు మారుపేరు లాగా విశ్వాసులను సిద్ధపరచుకున్న రెవరెండ్ పాల్సన్ రాజ్ ఒక ప్రత్యేక క్రైస్తవ సమాజాన్ని నిర్మించుకున్నారు. సహచర పరిచర్య సోదరులు రెవరెండ్ డాక్టర్ జయప్రకాష్ రెడ్డి స్నేహబంధంతో నేటి క్రైస్తవ ప్రపంచానికి తిరుగులేని పరిచర్య పోటీనిస్తూ ముందుకు సాగుతున్నారు. తన వ్యక్తిగత దృఢమైన విశ్వాసమే రెవరెండ్ పాల్సన్ రాజును ఇంతటి వారిని చేసింది. ప్రయాసపడి నిర్మించుకున్న ప్రతిష్టాత్మకమైన ఆలయాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ దేవుని సువార్తను ప్రకటిస్తున్నారు. రెవరెండ్ పాల్సన్ రాజ్ రెవరెండ్ జయప్రకాష్ ఇరువురు కొనసాగిస్తున్న దైవ సేవకు తిరుగులేని విధంగా వేళల్లో లక్షల్లో విశ్వాసులు రక్షించబడుతూ కుల మత బేధం లేకుండా సర్వమతాలు రెవరెండ్ పాల్సన్ రాజు బోధనలకు అత్యంత ప్రీతి బంధువులుగా మారి తనను అనుసరిస్తున్నారు. తన ఉన్నతమైన క్రైస్తవ బోధనలతో ప్రపంచం మొత్తం పేరుగాంచిన రెవరెండ్ పాల్సన్ రాజ్ ఆయురారోగ్యాలతో దేవుని సేవలో నిరంతర సేవకునిగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా గౌరవిస్తూ జై భీమ్ సంస్థ ఫౌండర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ బరిగెల శివ తన వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబ సభ్యుల పక్షాన జై భీమ్ సంస్థ పక్షాన జన్మదిన వేడుకలు తెలియజేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# నా పోటీ సిఎం చంద్రబాబుతోనే

**ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన లోకేశ్**
**రెండోరోజూ కొనసాగిన మనిల్లు కార్యక్రమం**
**పలువురు లబ్దిదారులకు పట్టాలు పంపిణీ**

**అమరావతి,ఏప్రిల్ 4(జై భీమ్ న్యూస్):**

నా పోటీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే' అంటూ విద్య, ఐటీ-, ఎలక్ట్రానిక్స్ శాఖల నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా నీరుకొండ గ్రామానికి చెందిన 99 మందికి, రత్నాల చెరువుకు చెందిన 199 మందికి శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి లోకేష్ పంపిణీ చేవారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి లోకేష్ అందజేశారు. యర్రబాలెం గ్రామానికి చెందిన 248 మందికి శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. అలాగే మధ్యాహ్నం నీరుకొండ గ్రామానికి చెందిన 99మందికి, రత్నాల చెరువు కు చెందిన - 199 మందికి శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈరోజు మొత్తం 546 మంది లబ్దిదారులకు శాశ్వత ఇంటి పట్టాలను ఉచితంగా అందజేశారు. సొంత ఖర్చులతో బట్టలు పెట్టి మరీ లబ్ధిదారులకు ఇంటి పట్టాలను మంత్రి లోకేష్ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రతీ విషయంలో చంద్రబాబుతో పోటీపడేందుకు ప్రయత్నిస్తానన్నారు. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటామని స్పష్టం చేశారు. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తానన్నారు. మంగళగిరిలో రానున్న రోజుల్లో కరెంట్ తీగలు కనిపంచవని చెప్పుకొచ్చారు. భూగర్భ విద్యుత్‌తో పాటు-, భూగర్భ డ్రైనేజ్, భూగర్భ గ్యాస్ వ్యవస్థను తీసుకొస్తామన్నారు. స్వచ్ఛ భారత్‌లో మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. స్వచ్ఛ మంగళగిరి కోసం ప్రజలందరి సహకారం అవసరమన్నారు. ఎవరూ ఇళ్ల ముందు చెత్త వేయొద్దన్నారు. ఎవరైనా ఇంటి ముందు చెత్త వేస్తే వారితో కలిసి తానూ ఆ చెత్త ఎత్తుతానని చెప్పారు. బహిరంగ మార్కెట్‌లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై శాశ్వత హక్కు మంగళగిరి ప్రజలకు కల్పిస్తున్నామన్నారు. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పానని.. తాను ఎక్కడికి వెళ్లినా మంగళగిరి తన గుండెల్లో ఉంటు-ందని వెల్లడించారు. సూపర్ 6 హామీలు ఓ పద్ధతి ప్రకారం అమలు చేస్తూనే... మంగళగిరిలో ఏ సమస్యా లేకుండా చూసుకుంటామన్నారు. కుప్పంతో పాటు- మంగళగిరిని కూడా తెలుగుదేశం కంచుకోటగా మారుస్తా అని చంద్రబాబుకు ఇచ్చిన హామీ నిలబెట్టు-కున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మంగళగిరి పేదలకు ఇంటి పట్టాల పంపిణీ రెండున్నర దశాబ్దాల కల అని చెప్పుకొచ్చారు. ఓడిన చోటే గెలిచి చూపాలని మంగళగిరిపై ప్రత్యేక దృష్టి సారించి 26 సంక్షేమ కార్యక్రమాలు ప్రతిపక్షంలో ఉండగా అమలు చేశానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై

**ఇతర వర్గాలను కించపరిచే పాటలు, ప్రసంగాలు వద్దు**
**కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ**
**వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్**



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్రకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, శోభాయాత్రను శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా 20 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభా యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. శోభా యాత్రలో ఇబ్బందలు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు, లైటింగ్, వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మంగళ్‌హాట్ నుంచి పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, సిద్ది అంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, కోఠి, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు ఓపెన్ టాప్ జీప్‌లో ప్రయాణిస్తూ రూట్‌ను పరిశీలించారు. ఈ సమన్వయ సమావేశంలో అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్, డీసీపీలు, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు, ఆర్ అండ్ బీ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, జలమండలి, ఆర్‌టీఏ, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

**సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ**
**సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కార్యాచరణ**

**హైదరాబాద్, ఏప్రిల4(జై భీమ్ న్యూస్):**

హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ ,జీహెచ్‌ఎంసీ,అటవీ ,హెచ్‌ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శు క్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్‌ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడింకా అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి?" అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా.. చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు.

# ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి**
**పెట్టుబడులు, పరిశ్రమల రాకతో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు**
**వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి అభినందనలు**
**రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
**పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన**

**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశలవారీగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగావకాశాల కల్పన కు మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే లు, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్షతో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించేందుకు తోడ్పడ్డారని తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 50 కి పైగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో స్కిల్ యూనివర్సిటీని దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో నెలకొల్పిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి దాదాపు మూడు వేల మంది వరకు పోటీ పడుతున్నారని, మిగతావారు నిరాశ పడుతున్నారని అన్నారు. ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగ అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని భావనతో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చినట్లయితే తద్వారా లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. హైదరాబాదులో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ముందుకెళ్తుంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు కానున్న. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ని పెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. గ్రూప్ 1 పరీక్షలను తమ ప్రభుత్వం త్వరలోనే గ్రూప్ 1 అధికారులు బాధ్యతలను చేపట్టనున్నారని పేర్కొన్నారు. వివిధ గ్రూప్స్ పరీక్షల నిర్వహించి 57వేల మందికి ఉద్యోగాలను కల్పించినట్లు చెప్పారు. మెగా జాబ్ మేళా నిర్వహించి వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలను కల్పించే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మెగా జాబ్ మేళా కు పెద్ద ఎత్తున హాజరైన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు లోను ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేవిధంగా కృషి చేస్తామన్నారు. రాబోయే నాలుగేళ్ల లోనూ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగ అవకాశాల కల్పన అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మెగా జాబ్ మేళాలో వివిధ కంపెనీలు ఐదు వేలకు పైగా ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ భూపాలపల్లి లోను ఈ నెల 26వ తేదీన మెగా జాబ్ మేళా ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్స్ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాలో పాల్గొన్న వివిధ కంపెనీలు అర్హతలను బట్టి ఇంటర్వ్యూలలో ఆఫర్ లెటర్లను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద తదితరుల చేతుల మీదుగా ఎంపికైన అభ్యర్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, డీఎఫ్ వో అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.



# కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ సీజ్ ఓనర్ పై కేసు నమోదు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల హేమలత శీతల పానీయాల ఏజెన్సీస్ నందు గడువు ముగిసిన శీతల పానీయాలను గ్రామాలలోని కిరణ షాపులకు సప్లై చేస్తున్నాడు అన్న సమాచారం మేరకు కమలాపూర్ లో గల సదరు ఏజెన్సీస్ దగ్గరికి వెళ్లి తనిఖీ చేయగా సుమారు 15,483 రూపాయల విలువ గల వివిధ రకాల గడువు ముగిసిన శీతల పానీయాలు (స్ప్రైట్, తంసప్, లిమ్కా, కోకా కోలా, పల్పి ఆరెంజ్, మజా, మినిట్ మేడ్ ఆపిల్..) దొరికినవి. వాటిని సీజ్ చేసి అట్టి ఏజెన్సీస్ ప్రొప్రైటర్ అయినా మౌటం ఓం ప్రకాష్ తండ్రి రాజబోసు అను అతడిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఈ.వీరభద్ర రావు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కమలాపూర్ తెలియజేశారు.

# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి








**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా**

**నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటినిని వేగవంతం చేయాలి**

**పేదలతో కలిసి ప్రజా ప్రతినిధులు ఉన్నత అధికారులు భోజనం చేయాలి**

**సన్న బియ్యం సరఫరా పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరా పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80% వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణా పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఏప్రిల్ 6న శ్రీరాం నవమి సందర్భంగా సీఎం భద్రాచలం వస్తారని, సన్న బియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి భోజనం చేస్తారని మంత్రి తెలిపారు. జిల్లా స్థాయిలో సైతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమానికి అవసరమైన మీడియా కవరేజ్ ఉండేలా చూడాలని మంత్రి తెలిపారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు.

**సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ...**

సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. నాగర్ కర్నూల్ , వనపర్తి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలో రవాణా 50 శాతం మాత్రమే ఉందని, ఇక్కడ బియ్యం రవాణా స్టేజ్ 2 మూమెంట్ వేగవంతం చేయాలని అన్నారు. సంచుల కొరత ఉంటే వెంటనే దృష్టికి తీసుకుని రావాలని, వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. సన్న రకం బియ్యం సరఫరా పై ప్రభుత్వ చిత్తశుద్ధి చాటేలా ప్రచారం కల్పించాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎం. సివిల్ సప్లైస్ మహేందర్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టండి

**పార్క్‌లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వండి**

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**వరంగల్ జిల్లా (పరకాల) జై భీమ్ న్యూస్**

కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ కార్యాలయం సమావేశం మందిరంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి పనుల పురోగతిపై వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజు, సిపి సన్ ప్రీత్ సింగ్, వరంగల్ హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద పి ప్రావీణ్య, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలతో కలిసి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులతో సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్‌లోని ఇండస్ట్రీల్లో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు గాను స్కిల్ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా స్థానికులకు నైపుణ్యం కల్పించి నియమించు కోవాలని అన్నారు. యంగ్ వన్, గణేష ఈకో టెక్స్టైల్స్ కంపెనీల ద్వారా నిర్వహణ గురించి తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిజిఐఐసి) డైరెక్టర్ ధరణికాంత్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్ అండ్ ఆర్ లేఔట్ లో పట్టాలిచ్చిన 863 రైతులకు వారి అభ్యర్థన మేరకు 50 గజాల నుండి 75 గజాలకు అందించుటకు టిజిఐఐసి ద్వారా అదనంగా రెండు ఎకరాల భూమి కేటాయించినందున వెంటనే తిరిగి లే అవుట్ ప్లాట్లు చేసి రాజీవ్ గాంధీ టౌన్ షిప్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో చేపడుతున్న అభివృద్ధి గురించి అంతర్గతంగా బీటీ రోడ్లు పూర్తయ్యాయని, స్ట్రామ్ వాటర్ డ్రైన్, విద్యుత్ సప్లై పనుల టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని, ఆర్ అండ్ ఆర్ కాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశుసంవర్ధక శాఖ ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పాఠశాల పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపగా. దీనికి అదనంగా కమ్యూనిటీ హాల్ కూడా ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మైక్రో మినీ స్మాల్ ఇండస్ట్రీస్ (ఎంఎస్ ఎంఈ) జిడిపి పథకం క్రింద 10.10 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన కనీస మౌళిక వసతులైన రోడ్లు, డ్రైన్స్, మంచినీటి సరఫరా, సంప్, పరిపాలన భవనం నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని జులై 2025 నాటికి పూర్తవుతాయని తెలిపారు. వర్షాకాలంలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో వరద నివారణ నిమిత్తం నాలా అభివృద్ధి పనుల పై సమీక్షిస్తూ లుజ్ సైల్ ఉన్నందున సాంకేతికపరంగా రీ డిజైన్ చేసి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. గ్రీనరీపై సమీక్షిస్తూ రోడ్లకు ఇరువైపులా సెంట్రల్ మీడియంలో గుర్తించిన కొన్ని ప్రధాన ప్రాంతాల్లో అటవీ ఉద్యానవగల శాఖల సంయుక్త సంయుక్తంగా మొక్కలు నాటి పచ్చదనం పెంచనున్నట్లు కలెక్టర్ తెలుపగా దీనికి ఆయా పనులు వర్షాకాలం ప్రారంభం వరకు పూర్తి అవ్వాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. సంగెం, గీసుకొండ మండలాల్లో గుడుంబాకు బానిసైన వారిని చైతన్యం కల్పించాలని శాసనసభ్యులు రేవుల ప్రకాశ్ రెడ్డి కోరగా, గుడుంబా పై ముక్కు పాదం మోపాలని అందుకుగాను ఎక్సైజ్ పోలీస్ రెవెన్యూ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దీనికి తోడుగా రిహాబిలిటేషన్ కేంద్రాల ద్వారా వారిలో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా జిల్ల కలెక్టర్లు ప్రత్యేక చొర తీసుకోవాలని మంత్రి సూచించారు. పరకాల నియోజకవర్గంలోని నాలుగు మండలాలలోనీ మహిళకు గీసుగొండ సంగేమ్ మండలాల్లో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాల ద్వారా 51 బ్యాచెస్ లను ఏర్పాటు చేసి 17 17 మహిళలకు శిక్షణ కల్పించి శిక్షణ పూర్తి చేసుకున్న 82 మంది మహిళలకు మంత్రించేతుల మీదుగా ఈరోజు ధృవపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అశ్విని తనాజీ వాకడే, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు కైటెక్స్ యంగ్ వన్ గణేశా కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# గంజాయి కేసుల్లో మూలాలకు వెళ్ళి నేరస్తులను అరెస్టు చేయాలి

**పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

గంజాయి కేసుల్లో రవాణాకు పాల్పడే వ్యక్తులను మాత్రమే కాకుండా గంజాయిని అందించేవాడితో పాటు దానిని స్వీకరించే వ్యక్తులను అరెస్టు చేయాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి నెల సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండిరగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండిరగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్ పిలిపించడం కాకుండా, అధికారులు రౌడీ షీటర్లను వ్యక్తిగతం కలుసుకోవడం లేదా పరిసరాల్లో వుండే వారి నుండి రౌడీ షీటర్ ప్రస్తుత స్థితిగతులను అరా తీయాలని, ఆస్తి నేరాలకు సంబంధించి




అధికారులు జ్కెలు నుండి విడుదలయ్యే నిందితుల సమాచారాన్ని సేకరించాలని, ఈ ఆస్తి నేరాల్లో పోలీస్ హట్ స్పాట్‌లుగా గుర్తించి, అధికంగా నేరాలు జరిగే ప్రాంతాల్లో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించాలని, డ్రంక్ అండ్ డ్క్రెవ్ తనీఖీలు ముమ్మరంగా నిర్వహించడంతో పాటు, ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ పోలీసులతో పాటు పోలీస్ స్టేషన్ అధికారులు సైతం డ్రంక్ అండ్ డ్క్రెవ్ తనీఖీలు నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ తప్పనిసరిగా కేసులను నమోదు చేయాలని, ప్రధానంగా ప్రజావాణి నుండి ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్‌కుమార్, జనగాం ఏఎస్పీ చ్కెతన్య, ఏ.ఎస్పీ మనాన్‌భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్ యాప్లపై సిట్ దర్యాప్తు స్పీడప్

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

డీజీపీ ఆఫీస్లో తొలి సమావేశం బెట్టింగ్, గేమింగ్ యాప్స్ కట్టడికి ప్రణాళికలు రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన కేసుల వివరాలు సేకరిస్తున్న సిట్ సీఐడీ చీఫ్ శిఖాగోయల్ ఆధ్వర్యంలో పలు అంశాలపై చర్చ. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కట్టడికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ బృందం దర్యాప్తు ముమ్మరం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన బెట్టింగ్ కేసులు, బాధితుల ఆత్మహత్యలు చేసుకున్న కేసుల ఆధారంగా ఇన్వెస్టిగేషన్ మొదలు పెట్టింది. ఈ మేరకు సీఐడీ చీఫ్ శిఖాగోయల్ ఆధ్వర్యంలో గురువారం మొదటి సమావేశం జరిగింది. బెట్టింగ్, గేమింగ్‌పై ఐదుగురు సభ్యులతో కూడిన సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ జితేందర్ నాలుగు రోజుల కింద ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే... ఐజీ ఎం.రమేశ్ రెడ్డి నేతృత్వంలో ఎస్పీలు సింధు శర్మ, వెంకట లక్ష్మి, అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్, డీఎస్పీ శంకర్‌తో సీఐడీ చీఫ్ సమావేశం నిర్వహించారు. సిట్ సభ్యులతో పలుకీలక అంశాలపై చర్చించారు. దర్యాప్తులో ప్రధానంగా బెట్టింగ్ యాప్స్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై డిస్కస్ చేశారు.

**కేసుల దర్యాప్తుకు స్పెషల్ ఫార్మాట్..**

బెట్టింగ్ యాప్స్ ప్రకటనల్ని నిషేధించడంతో పాటు రాష్ట్రంలో చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు అవసరమైన మార్పులు చేయడం సహా తదితర విషయాలపై సిట్ దృష్టి సారించింది. యాప్స్ కట్టడికి అనుసరించాల్సిన విధానాలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించి నమోదైన కేసులతో రిపోర్ట్ తయారు చేస్తున్నారు. కేసుల దర్యాప్తునకు ప్రత్యేక ఫార్మాట్ రూపొందించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే బెట్టింగ్ కేసులు దర్యాప్తు జరుపుతున్న అధికారులతో త్వరలోనే సిట్ మరోసారి సమావేశం నిర్వహించనున్నది. పోలీసులతో పాటు ఇతర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాల సహకారంతో బెట్టింగ్ యాప్స్ కట్టడిపై సమగ్ర నివేదిక రూపొందించి 90 రోజుల్లోగా డీజీపీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిట్ నివేదిక అందజేయనున్నది.

# పరకాల పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవారం పరకాల డివిజన్ పరిధిలోని పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సీసీ సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితిగతులను సంబంధిత సెక్టార్ ఎస్ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ పాల్గోన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఆరుగురికి జైలుశిక్ష

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, ఏసిపి వరంగల్ ట్రాఫిక్ సత్యనారాయణ సూచనల మేరకు కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వ్యక్తులు పట్టుపడగా అందులో ఆరుగురు వ్యక్తులు మద్యం సేవించిగా వారిని గౌరవ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా, ఆరుగురుకి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.ఫాతిమా చిన్నప్ప. పోలీసుల వివరాల ప్రకారం తురాయి బాలు, మ్యాక రాజు, కుంచం జంపన్న, చామళ్ళ రవీందర్, నక్క చంద్రశేఖర్, ఎకరా మూతల్లయ్యలకు రెండు రోజుల జైలు శిక్ష విధించగా వారిని పరకాల సబ్ జైలుకు, వారితో పాటు మరో 15 మందికి 23,200/- రూపాయల జరిమానా విధించడం జరిగిందని కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. నాగబాబు తెలిపారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి

**మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తుంది**
**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల లోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పరకాల నియోజకవర్గ పరిధిలోని గీసుకొండ, సంగెం, ఆత్మకూర్, దామెర మండలాలకు సంబంధించి కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి సంబంధించి మాటల వరకే పరిమిత కాకుండా మహిళా సాధికారత విషయంలో నేనున్నా అంటూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అండగా ఉంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు అందరూ కూడా ఓరుగల్లు పట్టణానికి సంబంధించి అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మంచి పాలసీ విధానాలతో ప్రజలకు ఉపయోగపడే ప్రగతిశీల కార్యక్రమాలను ఖచ్చితంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వము వచ్చిన తర్వాత 57వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన విషయం మీ అందరికీ తెలుసేనని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళలను లక్షాధికారిని చేస్తామన్నప్పుడు కొందరు అవహేళన చేసి మాట్లాడారని పేర్కొన్నారు. కానీ మహిళా వడ్డీ లేని రుణాలను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. మహిళల జీవితాల్లో మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఇంకా పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లాలి ఆ ప్రయత్నంలోనే మరొక సంకల్పం చేపట్టిందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళుతుందన్నారు. మహిళలకు ఏదైనా పనిని అప్పగిస్తే విజయవంతంగా ముందుకు తీసుకెళ్తారు అనే గట్టి నమ్మకంతో ముందుకువెళ్తున్నట్లు తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు స్వయం ఉపాధి పథకాలను పెద్ద ఎత్తున తీసుకెళ్దామన్నారు. చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిద్దామన్నారు. పదిమంది కలిసి మధ్యస్థాయి పరిశ్రమను ఏర్పాటు చేసుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలో సంబంధించిన పారిశ్రామికవేత్తలతో మాట్లాడి శిక్షణ పొందిన వాళ్లు ఉపాధి అవకాశాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలో ఒక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కుట్టు శిక్షణ కేంద్రాలను నడుపుతున్న దాంట్లో నైపుణ్యాన్ని పెంచుకొని ఇక్కడే ఉపాధి పొందే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మహిళలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో మీకు కూడా శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి కూడా పెద్ద ఎత్తున మహిళలను ఆర్థికాభివృద్ధిలో నడిపించే విధంగా ముందుకు తీసుకెళ్లాలని, డెయిరీ పరిశ్రమ ఏర్పాటుచేసి పాల ఉత్పత్తికి సంబంధించిన పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలనే ఒక సంకల్పంతో ముందుకు వెళ్తామన్నారు. వీటి ఏర్పాటు ద్వారా పదిమందికి ఉపాధితో పాటు ఆర్థిక పురోగతి సాధించేందుకు దోహదపడుతుందన్నారు.



అదేవిధంగా ఇక్కడ ఒక వాణిజ్య కేంద్రాన్ని ఏర్పాటుకు ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే యోచిస్తున్నారని అన్నారు. పరకాల ఒక ప్రధానమైన కేంద్రంగా ఏర్పాటు చేయాలని, వాణిజ్య కేంద్రంగా ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ముందుకు వెళుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అందరూ మీ వైపు చూస్తున్నరని, మీరు క్రియాశీలకంగా పని చేస్తారని ఆకాంక్షించారు. మహిళా సాధికారతకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మనము ఉత్పత్తి చేసే ప్రతి ఒక్క ఉత్పత్తి దేశ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలకు సంబంధించి వారి ఉద్యోగాలు మాకు కావాలి అన్నప్పుడు వారే మీ దగ్గరికి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి గ్రామీణ ప్రాంతంలో మీ ఇంటి దగ్గరే ఉద్యోగ అవకాశాలు ద్వారా పదిమందికి మేలు చేయాలన్నారు. కొత్తతరహా పరిశ్రమల ఏర్పాటు చేయాలని ఆలోచనతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మరొక పథకం రాజీవ్ యువ వికాసం తీసుకువచ్చిందన్నారు. రాజీవ్ వికాసం పథకానికి సంబంధించి మహిళలు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రావడం సంతోషకరంగా ఉందన్నారు. పరకాల నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలలో మంత్రి శ్రీధర్ బాబు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ట్రైనింగ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తే తానే స్వయంగా వచ్చి ప్రారంభిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ఇద్దరూ కూడా పరకాల నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో సహకరిస్తున్నారని, ఈ సందర్భంగా ఇరు జిల్లాల కలెక్టర్లకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. మహిళలు అంటే తనకి ఎంతో ఎక్కువ గౌరవమని అన్నారు. డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి మండలంలో మండల బిల్డింగ్ ఏర్పాటు చేయడమే కాకుండా పాకాల మహిళా బ్యాంక్ అని దేశంలోనే ఫస్ట్ టైం డ్వాక్రా గ్రూపులతోటి మహిళా బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గ పరిధిలో మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం రెండు సెంటర్స్ ఏర్పాటు చేసుకున్నామని, ఇంకొకటి పరకాలలో ఏర్పాటు చేసుకునేందుకు సహకరించాలని మంత్రిని కోరారు. వివిధ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడంలో అన్ని శాఖల అధికారులు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. పాల ఉత్పత్తి రంగంలో రైతులను ప్రోత్సహించేందుకు రైతులను శిక్షణ కోసం ముల్కనూరు డెయిరీ లో బ్యాచుల వారీగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 54 గ్రూపులు రిజిస్ట్రేషన్ కూడా అయిపోయిందన్నారు. ఇంట్లో ఆడబిడ్డ సంపాదించడం నేర్చుకుంటే కుటుంబం మొత్తం బాగుపడుతుందని, మీరు పునాది ఎంత బలంగా చేసుకుంటే మీ పిల్లలు భవిష్యత్తు అంత బలంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 50వేల రూపాయల నుంచి 4 లక్షల రూపాయల వరకు వివిధ యూనిట్ల నెలకొల్పి ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు సబ్సిడీని అందజేస్తుందని, రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలు వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేస్తున్నారు కనుక ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వివిధ కంపెనీల వారితో సమావేశమై మహిళలకు ఉపాధి విషయమై మాట్లాడారని పేర్కొన్నారు. కుట్టు శిక్షణలో నైపుణ్యం కలిగిన మహిళలకు ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. దాదాపు పదివేలు కంటే ఎక్కువ మందికి ఉద్యోగం కల్పించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం నాలుగు సెంటర్స్ ఏర్పాటు చేసి అక్కడ కావాల్సిన సదుపాయాలు అన్ని కూడా కల్పించినట్లు తెలిపారు. ఇతర మండలాల్లో కూడా ఇలాంటి ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఎవరైతే శిక్షణ పొందుతున్నారో కంప్లీట్ 30 రోజులు వాళ్ళు వదలకుండా ట్రైనింగ్ తీసుకోవాలన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గ పరిధిలో కుట్టు శిక్షణ కేంద్రాలను మార్చి 8 నాడు సంగెం, గీసుకొండ మండలాల్లో రెండు శిక్షణా కేంద్రాలని ప్రారంభించుకున్నామని అన్నారు. కుట్టులో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దీంట్లో ఫోర్ వీక్స్ లో ఫస్ట్ వీక్ బేసిక్ ట్రైనింగ్ అనేది ఇచ్చారని, ఇందులో నార్మల్ స్టిచ్చింగ్ మిషన్స్ మీద ట్రైనింగ్ ఇచ్చిన తర్వాత రిమైనింగ్ త్రీ వీక్స్ అడ్వాన్స్ ట్రైనింగ్ అండ్ డిఫరెంట్ టైప్స్ ఆఫ్ స్టిచింగ్ నుంచి మహిళలకు మాస్టర్ ఫైనర్ల ద్వారా శిక్షణనిచ్చినట్లు తెలిపారు. అడ్వాన్స్ ట్రైనింగ్ ఏదైతే అవసరమో ఆ కంపెనీలో ఉద్యోగం పొందడానికి దానిమీద బేసిక్ ట్రైనింగ్ అండ్ అక్కడ ఉద్యోగం పొందితే ఎలాంటి ఫెసిలిటీస్ ఉంటాయి ఇలాంటి బేసిక్ నాలెడ్జ్ వాళ్లకి ఇచ్చారని పేర్కొన్నారు. సార్ అండ్ ఇది అయిన తర్వాత లాస్ట్ వన్ టు డేస్ వాళ్ళకి అసెస్మెంట్ అనేది తీసుకున్న తర్వాత షార్ట్ లిస్ట్ అయిన పీపుల్ నుంచి ఒక 20 మందిని సెలెక్ట్ చేశారని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ ను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, కె ఆర్ నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ వరంగల్ డిఆర్డిఓ లు మేన శ్రీను, కౌసల్యా దేవి, పరకాల ఆర్డిఓ నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బండి సారమ్మ దశదినకర్మకు హాజరైన ఇన్స్పెక్టర్లతో పలువురు నాయకులు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బిఆర్ఎస్ హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్ మాతృమూర్తి బండి సారమ్మ దశదినకర్మకు బైరాన్ పల్లిలో హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటు వారి కుటుంసభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపిన మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, హసన్ పర్తి ఇన్స్పెక్టర్ వట్టే చేరాలు, పెంబర్తి, సిద్దాపురం మాజీ సర్పంచులు జోరుక పూల, ఈశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, యాదగిరి, హేమలత, చాతల్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న కాకతీయుల శిల్పకళకు నిదర్శనమైన రాజుల కొత్తపల్లి శివాలయం

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**



నెల్లికుదుర్ మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో సుమారు 11వ శతాబ్దానికి చెందిన శివాలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. కాకతీయుల కాలంలో నిర్మించబడిన ఈ ఆలయం ప్రత్యేకమైన శిల్పకళ, చారిత్రక ప్రాముఖ్యత కలిగినదిగా పరిగణించబడుతుంది. కానీ కాలగతిలో సంరక్షణ లేకపోవడంతో ఆలయం చెదలిపోతూ, పూర్తిగా నశించే ప్రమాదంలో ఉంది. ఈ ఆలయాన్ని ఇప్పటి వరకు ఎటువంటి అధికారుల దృష్టికి రానివ్వకపోవడం, ప్రాంత నాయకులు పట్టించుకోకపోవడం గ్రామ ప్రజలను తీవ్రంగా కలచివేస్తోంది. ఇది తూర్పు తెలంగాణ చరిత్రలో ఒక గొప్ప వారసత్వం. అలాంటి ఆలయాలను సంరక్షించడం మనందరి బాధ్యత. గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని, పురావస్తు శాఖను కోరుకుంటున్నారు. ఆలయాన్ని తక్షణమే పరిశీలించి, పునరుద్ధరణ చర్యలు చేపట్టి, ఈ చారిత్రక సంపదను భవిష్యత్ తరాలకోసం కాపాడాలని, చరిత్రను కాపాడితేనే సంస్కృతి నిలుస్తుంది %–% చరిత్రను నిర్లక్ష్యం చేస్తే వారసత్వం కోల్పోతాం అని వరిపెల్లి అనిల్ కుమార్ తెలియజేశారు.

## మహాబోధి మహావిహార ముక్తి ఆందోళన పోరాటానికి ఆర్పిఐ (అంబేద్కర్) పార్టీ సంపూర్ణ మద్దతు - మహేశ్ గోరానాకర్

**బిదర్ జిల్లా ( కర్ణాటక ) జై భీమ్ న్యూస్ :**



నేడు శనివారం రోజు బీదర్ జిల్లా బౌద్ధ భిక్కు భిక్కుని మరియు ఉపాసక సంఘం ద్వారా బిటి చట్టం 1949ని రద్దు చేయాలని మరియు మొత్తం బౌద్ధులకు మహా బోధి మహావిహారాన్ని పరిపాలన చేయాలని డిమాండ్ చేస్తూ బుద్ధ గయా యొక్క మహాబోధి మహావిహార ముక్తి ఉద్యమానికి మద్దతుగా కొనసాగుతున్న భారీ నిరసన ఉద్యమానికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) పూర్తి మద్దతు ఇస్తుంది. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన రాజకీయ పార్టీ ఆర్పిఐ, మతపరంగా స్థాపించబడిన భారతీయ బౌద్ధ మహాసభ మరియు సామాజికంగా స్థాపించబడిన సమతా సైనిక్ దళ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, సైనికులు, బుద్ధ బసవ అంబేద్కర్ అనుచరులు, బౌద్ధ ఆరాధకులు, ఆరాధకులు, పోరాట యోధులు, రాజ్యాంగ ప్రేమికులు, పోరాటంలో పాల్గొన్నారు, ఇది ప్రపంచ స్థాయిలో చరిత్రాత్మకంగా దృష్టిని ఆకర్షించింది. మేధావులు, ఆలోచనాపరులు, మహిళలు, యువత, విద్యార్థులు మద్దతు ఇవ్వండి. 5-4-2025 ఉదయం 11 గంటలకు డాక్టర్ అంబేద్కర్ సర్కిల్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే భారీ నిరసన కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు పాల్గొంటారని ఆర్పిఐ (అంబేద్కర్) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గోరానాకర్ ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## చిగురుమామిడి నూతన ఎస్ఐగా ఎస్. శ్రీనివాస్

**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

కమిషనరేట్ సి.ఎస్.బి. విభాగంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్.శ్రీనివాస్ ను చిగురుమామిడి నూతన ఎస్సైగా నియమిస్తూ గురువారంనాడు ఉత్తర్వులు వెలువడగా, ఆయన శుక్రవారంనాడు బాధ్యతలు స్వీకరించారు. భాధ్యతల అనంతరం చిగురుమామిడి నూతన ఎస్సై ఎస్. శ్రీనివాస్, కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. ఇంతకముందు చిగురుమామిడి ఎస్సైగా పనిచేసిన బి. రాజేష్ వీఆర్ కు బదిలీ అయ్యారు.



## వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**


వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం లోగోను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణలోని విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్ల సమావేశం అనంతరం ముఖ్యమంత్రి ఈ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గంటా చక్రపాణి, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వీసీ ప్రొ. గంగాధర్, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






## శ్రీ సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన దేవాలయం

**చౌటుప్పల్బీ జై భీమ్ న్యూస్**



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలోవ శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా సమాజం శ్రేయస్సు కోసం దేవాలయంలో శ్రీ రామకోటి యజ్ఞం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్తా మాట్లాడుతూ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ సందర్భంగా దేవాలయంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలియజేశారు సమాజ శ్రేయస్సు కోసం అన్ని రకాలుగా మంచిగా ఉండాలని ఉద్దేశంతో దేవాలయంలో రామకోటి మహా యజ్ఞాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఆరో తారీకు అనగా ఆదివారం రోజున సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ వివిధ గ్రామాల నుంచి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణ కార్యక్రమాన్ని తిలకించవలసిందిగా కోరారు. రామకోటి మహాయజ్ఞం లో పాల్గొంటున్న శ్రీ ఆది మహా విష్ణు దేవాలయ చైర్మన్ వరకంతం జంగారెడ్డి పుష్ప దంపతులు మరియు ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి సహకరిస్తున్నటువంటి భక్తులందరి దేవాలయ కమిటీ ఉత్సవ కమిటీ బాల భక్త సమాజం కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.


# డీఎం అండ్ హెచ్ఓతో కలిసి ఖానాపూర్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన చేసిన డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారి

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

డాక్టర్ రవీంద్ర నాయక్ డైరెక్టర్ పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్ లో పర్యటించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావును అడిగి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలన్నారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసావాలు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగింది. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని, ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటు వ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని, ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కార్నర్ పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ రవీందర్, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా ఆచార్య, డా విజయ్ కుమార్ వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ డాక్టర్ జ్యోతి ఎల్డి కంప్యూటర్ నాగరాజు, మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ట్రంప్ టారిఫోన్మాదం 50 దేశాలపై సుంకాలు విధింపు



అనుకున్నంతా అయింది. భారత్ నుండి దిగుమతి అవుతున్న వస్తువులు, ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 26 శాతం సుంకం విధించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ గొప్ప వ్యక్తి అని, మంచి స్నేహితుడని ప్రశంసిస్తూనే ప్రతీకార చర్యలకు పాల్పడ్డారు. అయితే ఇతర ఆసియా ఎగుమతిదారులైన చైనా (34 శాతం), వియత్నాం (46 శాతం), థారులాండ్ (36 శాతం), తైవాన్ (32 శాతం), ఇండోనేషియా (32 శాతం)తో పోలిస్తే భారత్‌పై విధించిన టారిఫ్ కొంత తక్కువేనని చెప్పాలి. కాగా భారత్‌తో పోలిస్తే ఆసియా దేశాలైన దక్షిణ కొరియా (25 శాతం), జపాన్ (24 శాతం), మలేసియా (24 శాతం)పై విధించిన సుంకం తక్కువగా ఉండడం గమనార్హం. యాభై దేశాలపై విధించిన సుంకాలకు సంబంధించిన వివరాలను వైట్‌హౌస్ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 'విమోచన దినోత్సవ ప్రతీకార సుంకాలు' పేరిట ఈ సమాచారాన్ని అందించింది. ఇప్పటి వరకూ వివిధ దేశాలు తమపై విధించిన సుంకాల నుండి ఊరట పొందినందున ఈ రోజును విమోచన దినం (లిబరేషన్ డే)గా జరుపుకుంటామని ట్రంప్ గతంలోనే ప్రకటించారు. 'అమెరికా చరిత్రలోని ముఖ్యమైన రోజులలో ఇది ఒకటి. ఇది మా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన సందర్భం. అనేక సంవత్సరాలుగా కష్టజీవులైన అమెరికా ప్రజలు నిర్లక్ష్యానికి గురి కావాల్సి వచ్చింది. కానీ ఇప్పుడు అభివృద్ధి చెందేందుకు మాకు సమయం లభించింది' అని ఆయన తెలిపారు. ఇప్పుడు విధించినవి 'రాయితీతో కూడిన' సుంకాలని ట్రంప్ చెప్పుకున్నారు. అమెరికాపై ఆయా దేశాలు విధిస్తున్న సుంకాలలో ఇవి సగం మాత్రమేనని చెప్పారు.

## గాజాపై ఇజ్రాయిల్ దళాలు దాడి

గాజా : గాజాలోని ఖాన్ యూనస్ నగరంలోని నివాస భవనాలపై ఇజ్రాయిల్ సైన్యం వైమానిక దాడికి పాల్పడింది. ఇజ్రాయిల్ సైన్యం గాజా అంతటా జరిపిన బాంబు దాడుల్లో 80 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ దాడి తర్వాత శిథిలాల కింద చిక్కుకున్న పాలస్తీనియన్ల కోసం గాజా పౌర రక్షణ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. మరోవైపు జబాలియా శరణార్థి శిబిరంలోని ఐక్యరాజ్యసమితి వైద్య సౌకర్యాల స్థావరంపైనా ఇజ్రాయిల్ దాడి చేసిందని, ఈ దాడిలో మహిళలు, చిన్నారులతో సహా 22 మంది మృతి చెందారని ఆరోపణలను ఇజ్రాయిల్ ఖండించింది. సిరియా, డమాస్కస్, హమాస్ గవర్నరేట్‌లపై ఇజ్రాయిల్ సైన్యం దాడి చేసినట్లు ఇజ్రాయిల్ సైన్యం ధృవీకరించింది. కాగా, మరోవైపు సిరియాపై ఇజ్రాయిల్ సైన్యం దాడి చేసింది. ఇజ్రాయిల్ సైన్యం చేసిన తాజా దాడిలో 9 మంది పౌరులు మృతి చెందారని, పలువురు గాయపడ్డారని దక్షిణా సిరియాలోని డెరా గవర్నరేట్‌లోని ప్రావిన్షియల్ ప్రభుత్వం తెలిపింది. సిరియా రాజధాని డమాస్కస్, మధ్య ప్రావిన్స్ హమాపై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు బాంబు దాడికి పాల్పడ్డాయి. యెమెన్‌లోని హౌతి నియంత్రణలో ఉన్న ప్రాంతాలపై అమెరికా సైన్యం రాత్రిపూట దాడులు జరుపుతోంది. బుధవారం రాత్రి పౌరుల వాహనాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా దాడులకు పాల్పడుతోందని హౌతి మీడియా నివేదించింది.



## 3085కు పెరిగిన మయన్మార్ భూకంప మృతుల సంఖ్య

వారం రోజుల క్రితం మయన్మార్‌లో వచ్చిన భూకంపం తాలూకు మృతుల సంఖ్య 3085కు పెరిగింది. సెర్చ్,రెస్క్యూ బృందాలు మరిన్ని మృతదేహాలను కనుగొన్నట్లు అక్కడి సైనిక ప్రభుత్వం తెలిపింది. కాగా మానవతా సహాయక బృందాలు బతికి బయటపడిన వారికి వైద్యం, ఆశ్రయం కల్పించడానికి ముందుకు వచ్చాయి. మరి 4715 మంది గాయపడ్డారని, 341 మంది ఆచూకీ లేకుండా పోయారని సైన్యం తెలిపింది. మయన్మార్ రెండో అతిపెద్ద నగరమైన మాండలే సమీపంలో 7.7 తీవ్రతతో కూడిన భూకంపం శుక్రవారం సంభవించిందన్నది అందరికీ తెలిసిన విషయమే. ఆ భూకంపం అనేక భవనాలను, రోడ్లను, బ్రిడ్జిలను వేర్వేరు ప్రాంతాల్లో ధ్వంసం చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్లుహెచ్ఓ) ప్రకారం నాలుగు ఆసుపత్రులు, ఓ హెల్త్ సెంటర్ పూర్తిగా ధ్వంసం అయ్యాయి. రోజురోజుకు గాయపడిన రోగుల సంఖ్య ఆసుపత్రుల్లో పెరుగుతున్నారని ఐక్యరాజ్యసమితి తెలిపింది. మాండలేలో ఇండియా మొబైల్ హాస్పిటల్, రష్యన్ బెలారష్యన్ సంయుక్త హాస్పిటల్ పనిచేస్తున్నాయి.

## వక్ఫ్‌బిల్లుపై సుప్రీంను ఆశ్రయించనున్న కాంగ్రెస్



న్యూఢిల్లీ : వక్ఫ్‌బిల్లుపై రాజ్యసభలో గురువారం వాడివేడి చర్చ జరిగిన అనంతరం.. శుక్రవారం తెల్లవారుజామున ఆమోదం పొందింది. అయితే ఈ వక్ఫ్ బిల్లుపై కాంగ్రెస్ సుప్రీంకోర్టులో సవాల్ చేయనుంది. ఈ విషయాన్ని ఆ పార్టీ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేష్ శుక్రవారం వెల్లడించారు. 'కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే సుప్రీంకోర్టులో అనేక చట్టాలపై సవాల్ చేసింది. వాటిలో 2019 పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ), 2005 సమాచార హక్కు (ఆర్‌టిఐ) చట్టం సవరణలు, ఎన్నికల నిర్వహణ నియమాలు (2024) సవరణలు, ప్రార్థనా స్థలాల చట్టం 1991 వంటి వాటిపై కాంగ్రెస్ సుప్రీంలో సవాల్ చేసింది. వీటితోపాటుగా వక్ఫ్ సవరణ బిల్లు 2024పై కూడా కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది' అని జైరాం రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన సూత్రాలపై దాడులుగా భావించే మోడీ ప్రభుత్వం చేసే ఏ చర్యలనైనా కాంగ్రెస్ ప్రతిఘటిస్తూనే ఉంటుంది ఆయన అన్నారు.

## డీలిమిటేషన్‌పై ప్రకాశ్ కరత్ కీలకోపన్యాసం

మధురై : కేంద్ర ప్రభుత్వం చెబుతున్న లోక్‌సభ నియోజకవర్గాల పునర్ విభజన(డీలిమిటేషన్)తో దేశంలోని రాష్ట్రాల మధ్య సమతుల్యత దెబ్బతింటుందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు సిఎం ఎమ్‌కె స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ విధానాలతో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, లౌకికత్వానికి ముప్పు పొంచి ఉందని వారు హెచ్చరించారు. వాటి పరిరక్షణకు పిడికిలి బిగించాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశంలోని లౌకిక శక్తులు, పార్టీలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ(ఎం) 24వ అఖిల భారత మహాసభలను పురస్కరించుకుని గురువారం తమిళనాడులోని మదురైలోగల రాజా ముత్తయ్య హాల్‌లో 'ఫెడరలిజం, ప్రిన్సిపుల్ ఆఫ్ ఇండియా' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కె.బాలకృష్ణన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు సిఎం ఎమ్‌కె స్టాలిన్ ముఖ్య వక్తలుగా ప్రసంగించారు. సిపిఐ (ఎం) పొలిట్ బ్యూరో సమన్వయకర్త ప్రకాశ్ కరత్ కీలకోపన్యాసం చేశారు. కర్ణాటక ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఎమ్‌సి సుధాకర్ కూడా పాల్గొని ప్రసంగించారు.



## మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పన రూపొందించాలి

సీఎం రేవంత్ రెడ్డి



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడబోదని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా, ఆచరణ యోగ్యంగా విధాన పత్రం ఉండాలని చెప్పారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు, తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి ఐసీసీసీలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (వైఐఎస్యూ) నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సూచించారు. విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని చెప్పారు. వివిధ రాష్ట్రాల్లో జరిపిన పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ఇప్పటివరకు విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ (లోక్‌సత్తా జేపీ) వివరించారు. విద్యా వ్యవస్థలో తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు గారు, తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొ. పీఎల్ విశ్వేశ్వరరావు, డా. చారుకొండ వెంకటేష్, కె. జ్యోత్స్న శివా రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వాహనాలు నడిపే బాలల తల్లిదండ్రులకు హెచ్చరిక

వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 05 మంది మైనర్ డ్రైవ్ చేసే వ్యక్తులను గుర్తించి వారిపై జువెనైల్ కోర్టులో చార్జిషీట్స్ ఫైల్ చేయగా అట్టి ఐదుగురికి మంది మైనర్ బాలురను జువెనైల్ మేజిస్ట్రేట్ ఒక రోజు బాలల అబ్జర్వేషన్ హోమ్ కి పంపనైనది. ఇకపై వాహనాలు నడిపే మైనరర్లను పట్టుకొని ఛార్జ్ షీట్ ఫైల్ చేసి కోర్టు ముందు హాజరు పరచడం, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేయడం జరుగుతుంది అని తెలియపరుస్తున్నాం. లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరికీ ఒక వాహనదారునికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం 1300/-రూపాయల జరిమాన విధించారు. అనంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 24 మందిని హాజరు పరుచగా రాయపురం సాయి కుమార్ (27) తిరుపతిబీ ఎన్జిఓస్ కాలనీ, హన్మకొండకు రెండు రోజుల సామాజిక సేవా శిక్ష పడగా ప్రొఫెసర్ వెటర్నరీ హాస్పిటల్, ఎంజిఎం వద్దకు పంపి మిగతా (23) మందికి 25,800/- రూపాయల జరిమానా వారికి విధించారనీ వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ తెలియజేశారు.

## విమానాశ్రయంలో చిక్కుకుపోయిన భారతీయులు..!

అంకారా: లండన్ నుండి ముంబయి ప్రయాణిస్తున్న విమానం తుర్కియేలో అత్యవసరంగా ల్యాండ్ కావడంతో 200 మందికి పైగా భారతీయులు చిక్కుకుపోయారు. 16 గంటలుగా ప్రయాణికులు అక్కడే నిలిచిపోయారని సీనియర్ అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లండన్ నుండి ముంబయి ప్రయాణిస్తున్న వర్జిన్ అట్లాంటిక్ విమానం మెడికల్ ఎమర్జెన్సీ కారణంగా తుర్కియేలోని మారుమూల దియార్‌బాకిర్ విమానాశ్రయం (డిఐవై)లో ఆ్యవసరంగా ల్యాండ్ అయింది. ఒక ప్రయాణికుడు తీవ్ర భయాందోళనకు గురికావడంతో అతనికి వైద్య చికిత్స అనివార్యమైంది. అయితే ల్యాండింగ్ సమయంలో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానం అక్కడే నిలిచిపోయినట్లు ఆ అధికారి తెలిపారు. విమానయాన సంస్థ ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని ప్రయాణికులు తెలిపారు. తమకు వసతి సౌకర్యం కూడా కల్పించలేదని, మారుమూల ప్రాంతం కావడంతో చిమ్మచీకటిగా ఉందని, బేస్ క్యాంప్ (సైనిక స్థావరం) కావడంతో బయటకు వెళ్లేందుకు కూడా అవకాశం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఆ విమానంలో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారనే అంశంపై స్పష్టత లేదు.

జై భీమ్ POWER OF PEOPLE

## ప్రియదర్శి మధ్యలో ఇరుక్కున్నాడే




కోర్ట్ రూపంలో ఇటీవలే బ్లాక్ బస్టర్ చవి చూసిన ప్రియదర్శి నెల తిరగడం ఆలస్యం ఏప్రిల్ 18న సారంగపాణి జాతకంతో ప్రేక్షకులను పలకరించబోతున్నాడు. మొత్తం తెలుగు నటీనటులతో రూపొందిన ఈ ఎంటర్ టైనర్ కు ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వం వహించారు. మొదటి నుంచి చివరి దాకా నవ్విస్తూ ఉంటామని టీమ్ హామీ ఇస్తోంది. కోర్ట్ విషయంలో ప్రియదర్శికి సోలో క్రెడిట్ దక్కలేదు. కొత్త జంటతో పాటు దర్శకుడు, శివాజీ అందరూ సమానంగా పంచుకున్నారు. కానీ సారంగపాణి అలా కాదు. తనకిది సోలో మూవీ. హిట్టు కొడితే మార్కెట్ పరంగా చాలా ఉపయోగపడుతుంది. అయితే ఇక్కడో చిక్కు ఉంది.అనుష్క ఘాటీ వాయిదా పడగానే ఆ డేట్ తీసుకున్న సారంగపాణి జాతకంకు ఇప్పుడు కీలకమైన పోటీ ప్రత్యర్థులు తయారయ్యారు. ఒకరోజు ముందే వచ్చే తమన్నా ఓదెల 2 మీద మాస్ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. బిజినెస్ కూడా బాగా జరిగింది. కంటెంట్ కనక వర్కౌట్ అయితే మంచి లాభాలు వస్తాయి. ఎలాంటి స్టార్ క్యాస్టింగ్, పెద్ద బడ్జెట్ లేకుండానే మా ఊరి పొలిమేర 2 అంత విజయం సాధించినప్పుడు బోలెడు ఆకర్షణలున్న ఓదెల 2కి ఇంకా ఎక్కువ ఛాన్స్ ఉంటుంది. పైగా ముందే వచ్చే అడ్వాంటేజ్ ఖచ్చితంగా ఓపెనింగ్స్ తీసుకొస్తుంది. హారర్ జానర్ కాబట్టి ముందే ఫలితాన్ని ఊహించలేం. ఇది పక్కనపెడితే కళ్యాణ్ రామ్ అర్జున్ సన్నాఫ్ వైజయంతి డేట్ ని ఏప్రిల్ 18 ప్రకటించడం ఫ్యాన్స్ ని ఆశ్చర్యపరిచింది. నిజానికి అందరూ మేలో వస్తుందనుకున్నారు. కానీ హఠాత్తుగా నిర్ణయం మార్చుకోవడం వేసవి సెలవులను లక్ష్యంగా పెట్టుకోవడమే.

## తిడితే సినిమా హిట్టవుతుందా!



హెడ్డింగ్ చూసి ఇదేం ప్రశ్న అనుకుంటున్నారా. నిర్మాత సాజిద్ నడియాడ్ వాలా భార్య వార్దా ఖాన్ వరస చూస్తే మీకూ అదే అనిపిస్తుంది. ఇటీవలే విడుదలైన సికందర్ ఎంత దారుణంగా బోల్తా కొట్టిందో చూస్తున్నాం. వంద కోట్ల గ్రాస్ దాటడంలో ఆశ్చర్యం లేదు కానీ జవాన్, పఠాన్ రేంజ్ లో ఇది రికార్డులు సృష్టిస్తుందని బోలెడు ఆశలు పెట్టుకున్న సల్మాన్ ఖాన్ ఫ్యాన్స్ నమ్మకం నిలువునా నీరుగారిపోయింది. దీంతో ఇంత అత్తెసరు కంటెంట్ తో తమ హీరోతో ఎందుకు ఆడుకున్నారని సాజిద్ ని నిలదీస్తూ సోషల్ మీడియా వేదికగా కొందరు ఫ్యాన్స్ ఎక్స్ లో ట్వీట్లు పెట్టారు. వాటిలో ఘాటైన పదజాలం ఉంది. దీనికి వార్దా ఖాన్ స్పందిస్తూ ఆ తిట్లు శాపనార్థాలు రీ ట్వీట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో వాళ్ళు రివర్స్ లో ఇలా చేయడం మీకు సిగ్గుగా లేదా అంటూ విరుచుకుపడ్డారు. మీరు త్వరగా కోలుకోవాలంటూ ఆవిడ బదులు ఇవ్వడంతో అగ్గి మరింత రాజుకుంది. మెల్లగా వ్యవహారం ఎటో వెళ్తోందని గుర్తించిన వార్దా తర్వాత వాటిని డిలీట్ చేయడం క్లైమాక్స్. నిజానికి సినిమా బాలేదన్నది ఓపెన్ సీక్రెట్. దాపరికం ఏం లేదు. వందల రూపాయలు ఖర్చు పెట్టుకుని థియేటర్ కొచ్చిన జనం తమకు చిరాకనిపిస్తే తిడతారు. అది సహజం. టికెట్ రూపంలో వాళ్ళకా హక్కు సంక్రమిస్తుంది. దాన్ని ఎగతాళి చేయకూడదు. ఇలా రెచ్చగొడుతూ ఉంటే ఫ్యాన్స్ ఇంకా ఎక్కువ చేస్తారు. కొందరు ఒక అడుగు ముందుకేసి సల్మాన్ ఇలాంటి చెత్త కథలు ఎంచుకోవడంలో వార్దాఖాన్ ప్రమేయం ఉందని చెప్పడం గొడవని ఇంకో మలుపు తిప్పింది. ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా సికందర్ వాషౌట్ అయ్యింది.

## జాక్ మూడు భాగాలు..



ఇప్పుడంతా సీక్వెల్స్ ట్రెండ్. ఒక సినిమాకు ఎంత క్రేజ్ ఉందో ముందే గుర్తిస్తున్న దర్శకులు దానికి అనుగుణంగా పార్ట్ 2 అంటూ స్క్రిప్ట్ రెడీ చేసుకుంటున్నారు. ఏప్రిల్ 10 విడుదల కాబోతున్న సిద్ధూ జొన్నలగడ్డ జాక్ కు మరో రెండు భాగాలు కొనసాగింపు ఉంటుందట. జాక్ ప్రో, జాక్ ప్రో మ్యాక్స్ పేరుతో కథలు కూడా రాసి పెట్టుకున్నారట. ఇప్పుడొచ్చే బాక్సాఫీస్ రిజల్ట్ ని బట్టి నిర్ణయం తీసుకుంటామనే తరహాలో దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ హింట్ ఇవ్వడం గమనార్హం. సిద్ధూ సైతం రెడీగా ఉన్నాననే సంకేతం ఇచ్చాడు కానీ ఎంతమేరకు ఇది సాధ్యమవుతుందనేది తెలియాలంటే వారం ఆగాలి. నిజానికి జాక్ మీద విపరీతమైన హైప్ లేదు. ట్రైలర్ కట్ బాగానే ఉన్నప్పటికీ బూతులు జొప్పించడం పట్ల అప్పుడే కామెంట్లు మొదలైపోయాయి. దానికి సమాధానంగా సిద్ధూ వెర్షన్ ఏదైనా భాస్కర్ ఎప్పుడూ ట్రై చేయని ఇలాంటి ఎలిమెంట్స్ ట్రెండ్ అనుకోవాలో లేక ఇంకేమైనానో ఆయనకే తెలియాలి. వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటించడం ఎంత వరకు ప్లస్ అవుతుందనేది థియేటర్ లో సినిమా చూశాక కాని కంక్లూజన్ కు రాలేం. డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ టైంలో చూపించిన ప్రమోషన్ల జోరు జాక్ కు ఫాలో కావడం కష్టంగా ఉంది. చేతిలో టైం తక్కువగా ఉండటంతో పరిమితంగా చేస్తున్నారు. బాక్సాఫీస్ వద్ద జాక్ కు తెలుగులో ఎలాంటి పోటీ లేదు కానీ తమిళం నుంచి వస్తున్న గుడ్ బ్యాడ్ అగ్లీ, జాట్ రూపంలో అజిత్, సన్నీడియోల్ లు కాంపిటీషన్ ఇవ్వబోతున్నారు.



# 'ఆదిత్య 369' చూసిన నాసా సైంటిస్టులు

తెలుగు సినిమా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోయిన చిత్రం.. ఆదిత్య 369. ఇప్పుడు చూసినా కొత్తగా అనిపించే కాన్సెప్ట్‌తో 34 ఏళ్ల కిందటే సినిమా తీసి అబ్బురపరిచింది సింగీతం శ్రీనివాసరావు బృందం. ఈ ఆల్ టైం క్లాసిక్ ఈ శుక్రవారం పెద్ద ఎత్తున రీ రిలీజ్ కాబోతోంది. ఒక కొత్త సినిమా స్థాయిలో దీనికి టీం ప్రమోషన్లు చేస్తోంది. మొన్న నందమూరి బాలకృష్ణ తదితరులు కలిసి ప్రి రిలీజ్ ఈవెంట్లో పాల్గొన్నారు. తాజాగా దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సైతం మీడియాను కలిశారు. 'ఆదిత్య 369' గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఐతే దీని కంటే ముందే ఓ ఇంటర్వ్యూలో ఆయన.. 'ఆదిత్య 369'కు నాసా సైంటిస్టుల ప్రశంసలు దక్కిన విషయాన్ని పంచుకోవడం విశేషం. ఆదిత్య 369 తీసిన సమయానికి అప్పటిదాకా ఇండియన్ స్క్రీన్ మీద టైం మెషీన్ నేపథ్యంలో సినిమానే రాలేదని.. అయినా ఇండియాలో ఈ తరహా చిత్రం తొలిసారి తీసినప్పటికీ పర్ఫెక్షన్ ఉండేలా చూసుకున్నామని సింగీతం తెలిపారు. నాసాలో పని చేసే తెలుగు, ఇండియన్ సైంటిస్టులకు ఈ సినిమా గురించి తెలిసి ముచ్చటపడి.. తమ బృందానికి ఈ సినిమా చూపించారని.. వాళ్లందరికీ ఈ సినిమా చాలా నచ్చి తమతో మాట్లాడారని సింగీతం తెలిపారు. అప్పటికే వరల్డ్ సినిమాలో టైం మెషీన్ నేపథ్యంలో అనేక సినిమాలు వచ్చాయని.. ఐతే వాటన్నింటిలో ఇదే పర్ఫెక్ట్‌గా ఉందని కితాబిచ్చారని సింగీతం చెప్పారు. కాలంలో ప్రయాణానికి కాంతికి సంబంధం ఉందని.. ఈ విషయాన్ని టైం మెషీన్ పని చేయడం మొదలుపెట్టి హీరో హీరోయిన్లు అందులో ప్రయాణం మొదలుపెట్టే సన్నివేశం చూసి నాసా సైంటిస్టులు ఎంతగానో అభినందించారని సింగీతం తెలిపారు. ఇక తాజా ఇంటర్వ్యూలో సింగీతం మాట్లాడుతూ.. ఆదిత్య 369 సీక్వెల్ తీయాలని ఎంతో ప్రయత్నించామని.. స్క్రిప్టు కూడా రెడీ చేశామని.. కానీ ఇప్పటిదాకా అది సాధ్యపడలేదని అన్నారు. ఈ సీక్వెల్‌తో తన కొడుకు మోక్షజ్ఞను వెండితెరకు పరిచయం చేయాలని కూడా బాలయ్య భావించారని.. ఆలస్యం అయినప్పటికీ బాలయ్య ఈ సినిమా చేయాలనే అనుకుంటున్నారని సింగీతం తెలిపారు.

## దర్శకుడు మనోజ్ కుమార్ కన్నుమూత

బాలీవుడ్ ప్రముఖ నటుడు, దర్శకుడు మనోజ్ కుమార్ (87) కన్నుమూశారు. కోకిలాబెన్ ముంబైలోని ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో వృద్ధాప్య వ్యాధులకు చికిత్స పొందుతున్నారు. భారతీయ సినిమాకు ఆయన చేసిన కృషికి గాను 1992లో భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీతో సత్కరించింది. 40 సంవత్సరాలకు పైగా తన కెరీర్‌లో, మనోజ్ కుమార్ కల్ట్ క్లాసిక్ చిత్రాలకు నటించి దర్శకత్వం వహించారు. మనోజ్ కుమార్ సుమారు 60 సినిమాలలో నటించారు. ఏడు చిత్రాలకు దర్శకత్వం వహించారు. దేశభక్తి చిత్రాలకు ప్రసిద్ధి చెందడంతో ఆయనను భరత్ కుమార్ అని కూడా పిలుస్తారు. భారతీయ సినిమాకు ఆయన చేసిన కృషికి జాతీయ చలనచిత్ర అవార్డును అందుకున్నారు. 2015లో, మనోజ్ కుమార్ చిత్ర పరిశ్రమలో అత్యున్నత పురస్కారం అయిన దాదాసాహిబ్ ఫాల్కే అవార్డును గెలుచుకున్నారు.మనోజ్ కుమార్ మృతికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎక్స్ లో నివాళులర్పించారు. ప్రముఖ నటుడు, చిత్రనిర్మాత మనోజ్ కుమార్ మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన భారతీయ సినిమాకు ఒక చిహ్నమని తెలిపారు. ఆయన దేశభక్తి ఆయన చిత్రాలలో కూడా ప్రతిబింబిస్తుందన్నారు. మనోజ్ రచనలు జాతీయ గౌరవ స్ఫూర్తిని రగిలించాయని, తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని కొనియాడారు. ఉపకార్, రోటీ కపటా ఔర్ మకాన్ మరియు పురబ్ పశ్చిమ్ అనేవి ఆయన దర్శకత్వం వహించిన కల్ట్ క్లాసిక్ చిత్రాలు. భగత్ సింగ్ జీవితం ఆధారంగా మనోజ్ కుమార్ నిర్మించిన 'షాహీద్' చిత్రానికి మంచి స్పందన వచ్చింది.

## పాన్ ఇండియా స్టార్‌తో మరోసారి..

దిశా పటాని అంటే అందాల ఆరబోతకి కేరాఫ్. ఆమె ఇన్ స్టాగ్రామ్ ఓపెన్ చేసి చూస్తే ఒద్దికగా, పొందికగా ఉన్న ఒక్క ఫోటో కనిపించదు. అందాల ఆరబోత వల్ల ఆమెకి ఇన్‌స్టాలో ఫాలోవర్స్ పెరుగుతున్నారు. యాడ్స్ బాగా వస్తున్నాయి. ఈవెంట్స్‌లో డ్యాన్స్ పెర్ఫార్మన్స్ కోసం ఆఫర్లు ఒళ్ళో వాలుతున్నాయి. దాంతో పాటు కోట్ల రాబడి అకౌంట్లో పడుతోంది. కానీ అసలైన సినిమా ఆఫర్లు మాత్రం రావడం లేదు. ఆమె గతేడాది ప్రభాస్ హీరోగా రూపొందిన కల్కి 2898ఎడి చిత్రంలో నటించింది. అందులో ప్రభాస్ సరసన కనిపించింది. అంత పెద్ద హిట్ తర్వాత కూడా ఆమెకి బాలీవుడ్‌లో ఒక్కటంటే ఒక్క మూవీ ఆఫర్ రాలేదు. తాజాగా మరోసారి ఆమెకి ప్రభాస్ సరసన నటించే అవకాశం వచ్చిందని ప్రచారం జరుగుతోంది. ప్రభాస్ హీరోగా దర్శకుడు హను రాఘవపూడి ఒక చిత్రం రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో కొత్త భామ మెయిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఒక కీలకమైన పాత్రకి దిశని తీసుకోవాలని భావిస్తున్నారట.



HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM